Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com



## స్కిల్ డెవలప్మెంట్ కేసులో సీఎం చంద్రబాబుకు ఊరట?

- మిగతా 2లో..

గురువారం 17 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 123 పేజీలు 10 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ఏపీలో కొత్తగా.. ఆరు పాలసీలు

❖ 20 లక్షల ఉద్యోగాలపై ప్రకటన ❖ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కొత్తగా ఆరు పాలసీలను తీసుకురావాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈకొత్త విధానాలు రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందన్నారు. ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎమ్ఈ ఎంటర్‌ప్యూనర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0, ఏపీ ఎలక్ట్రానిక్ పాలసీ 4.0, ఏపీ ఇండస్ట్రీయల్ పార్క్ పాలసీ 4.0, ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ 4.0 పాలసీలను తీసుకొస్తున్నామన్నారు. త్వరలో మరికొన్ని పాలసీలను తీసుకువస్తామన్నారు. ఐటీ, టూరిజానికి సంబంధించిన పాలసీలను తీసుకొస్తామన్నారు. ఒకేసారి ఆరు విధానాలను తీసుకొచ్చామన్నారు. కొత్త పాలసీలపై ఎంతో కసరత్తు చేశామన్నారు.



**20 లక్షల ఉద్యోగాలు..**

ఎన్నికల సమయంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దీనిలో భాగంగా రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించడమే లక్ష్యంగా కొత్త పాలసీలను తెస్తున్నామన్నారు. జాబ్ ఫస్ట్ పేరుతోనే అన్ని పాలసీలను రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి పాలసీలో ఉద్యోగాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. గతంలో చేసిన పాలసీల్లో ఎంత మొత్తంలో పెట్టుబడులు వచ్చాయని అడిగేవారని, తాము కొత్తగా తీసుకొస్తున్న పాలసీలో ఎంత మందికి ఉద్యోగాలు ఇస్తున్నామనే విషయాన్ని

- మిగతా 2లో..

## ఎయిర్‌బస్‌లో 2500 ఉద్యోగులపై వేటు



**న్యూయార్క్ -సూర్య వాస్తవం**

బోయింగ్ బాటలో ఎయిర్‌బస్ కూడా వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించే పనిలో పడింది. రక్షణ, అంతరిక్షయాన రంగంలో నెలకొన్న స్తబ్దతతో ఆర్డర్లు పడిపోవడంతో తయారీ సంస్థలు పొదుపు చర్యలకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే యూరోపియన్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్‌బస్ తన రక్షణ, అంతరక్ష (స్పేస్) రంగంలోని ఉద్యోగులపై వేటు వేయనుందని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ కంపెనీ డిఫెన్స్, స్పేస్ రంగాల్లో 35,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. పెరుగుతున్న వ్యయాలను తగ్గించుకోవడానికి, రక్షణ ప్రాజెక్టుల్లో ఆలస్యం నేపథ్యంలో పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆ కంపెనీ వర్గాల సమాచారం. ఇటీవల పశ్చిమ దేశాల్లో నెలకొంటున్న వరుస ఆందోళనలు అనేక వ్యాపారాలను దెబ్బతీస్తున్నాయి. ఇందులో అంతరిక్షయానం

- మిగతా 2లో..

## లెబనాన్‌లో నిరాశ్రయులైన నాలుగు లక్షల మందికి పైగా చిన్నారులు



**ఐరాస-సూర్య వాస్తవం**

గత మూడు వారాలుగా ఇజ్రాయిల్ జరుపుతున్న కర్కశ దాడులతో నాలుగు లక్షలకు పైగా లెబనాన్ చిన్నారులు నిరాశ్రయులయ్యారని యునిసెఫ్ పేర్కొంది. నిరాశ్రయులైన చిన్నారులు కిక్కిరిసిన శిబిరాల్లో ఉంటున్నారని, ప్లాస్టిక్ షీట్‌తో వేరుచేసిన తరగతి గదుల్లో మూడు నాలుగు కుటుంబాలతో కలిసి తలదాచుకుంటున్నారని హ్యూమన్‌టేరియన్ యాక్షన్స్ ఫర్ యునిసెఫ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టెడ్ చైబాన్ సోమవారం పేర్కొన్నారు. ఇప్పుడు ఇక్కడ మనం చర్చించుకునే అంశం చాలా నిరాశకు గురిచేసేదని, 12 లక్షల మంది చిన్నారులు విద్యకు దూరమయ్యారని, ఓ తరం కోల్పోతుందని హెచ్చరిస్తోందని అన్నారు. యుద్ధంలో ధ్వంసం కావడం, శరణార్థి శిబిరాలుగా వినియోగించడంతో లెబనాన్‌లో పాఠశాలలు

- మిగతా 2లో..

## కొలువుతీరిన ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం



- మిగతా 2లో..

## ట్యాంపరింగ్ సాధ్యం కాదు..!

- క్లారిటీ ఇచ్చిన సీఈసీ రాజీవ్‌కుమార్




**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం**

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలవేళ ఈవీఎం లపై దుమారం మొదైలంది.. హర్యానా ఎన్నికల ఫలితాల అనంతరం ఈవీఎంలపై కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. బ్యాలెట్ ఎన్నికల కోసం పట్టుబట్టాలంటూ కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.. అయితే.. ఈవీఎం లపై అనుమానాలను కొట్టిపారేసిన సీఈసీ రాజీవ్‌కుమార్.. కాంగ్రెస్ ఆరోపణలపై స్పందించారు. మహారాష్ట్ర, జార్ఖండ్, దేశవ్యాప్తంగా ఉప ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించిన సీఈసీ రాజీవ్ కుమార్..

- మిగతా 2లో..

## 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ



**ఉండవల్లి-సూర్య వాస్తవం:** ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ 42వ రోజు నిర్వహించిన "ప్రజాదర్బార్" కు వినతులు వెల్లువలా వచ్చాయి. మంగళగిరి నియోజకవర్గం నుంచి వైద్య, ఆరోగ్య సమస్యలకు సాయం అందించాలని పలువురు కోరారు. తక్షణమే సిబ్బంది ద్వారా వారికి కావాల్సిన సాయం అందించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరులోని పులివాగు ఆక్రమణలు తొలగించి, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన గుంటక సుబ్బారెడ్డి ఫిర్యాదు చేశారు. తమ 20 ఎకరాల ఈనాం భూములను ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా కలసపాడు మండలం ముద్దంవారిపల్లికి చెందిన గ్రామస్థులు కోరారు. తిరుపతిలోని శీ వేంకటేశ్వర

- మిగతా 2లో..

## మసీదులో జైశ్రీరాం నినాదాలు మత విశ్వాసాలను దెబ్బతీయవు




**బెంగళూరు- సూర్య వాస్తవం :** మసీదులో జైశ్రీరాం నినాదాలు చేయడం వలన ఏ మత పరమైన విశ్వాసాలను దెబ్బతీయవని కర్ణాటక హైకోర్టు తీర్పునిచ్చింది. ఇద్దరు వ్యక్తులపై పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసును మంగళవారం కొట్టివేసింది. జైశ్రీరామ్ నినాదాలు ఏ కమ్యూనిటీ మతపరమైన భావాలనైనా ఎలా దెబ్బతీస్తాయో అర్థం కావడం లేదని నిందితుని అప్పీల్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ ఎం.నాగప్రసన్న నేతృత్వంలోని సింగిల్ డివిజన్ బెంచ్ తీర్పును

- మిగతా 2లో..

## సూపర్ హిట్ జోడీ

**అమరావతి-సూర్య వాస్తవం**

ఒకరేమో సీఎం.. మరొకరేమో డిప్యూటీ సీఎం.. వారిద్దరి లక్ష్యం ప్రజాసంక్షేమ పాలన సాగించడమే. అయితే ఒకరిది సుధీర్ఘ రాజకీయ చరిత్ర.. మరొకరిది అందుకు భిన్నమైనా ఊహించని రీతిలో రాజకీయ రంగప్రవేశం చేసి, సక్సెస్ అయ్యారు. అంతవరకు ఒకే కానీ.. అనతి కాలంలోనే డిప్యూటీ సీఎంగా ప్రజల మన్ననలు పొందడమే కాక, ఏకంగా పల్లెలను అభివృద్ధి బాటలో పయనింపజేసేందుకు భారీ ప్రణాళిక రూపొందించారు ఆయన. అందుకు సీఎంగా సుధీర్ఘ అనుభవం గల ఆ నేత.. తన ప్రభుత్వంలో భాగమైన డిప్యూటీ సీఎంకు అభినందనలు తెలిపారు. ఇంతకు అభినందించిన సీఎం చంద్రబాబు అయితే.. అభినందనలు అందుకున్న వారు ఎవరో మళ్లీ ప్రత్యేకంగా చెప్పాలా.. ఆయనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక.. పాలనా పరమైన అంశాలపై డిప్యూటీ సీఎం పవన్





అనతికాలంలోనే పట్టు సాధించారు. అంతేకాదు తనకు అప్పగించిన అటవీ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పూర్తి అవగాహనతో అడుగులు వేస్తున్నారు పవన్. అందుకే కాబోలు తొలుత విస్తృత సమావేశాలు నిర్వహించి, తన శాఖల స్థితిగతులు అన్నీ తెలుసుకున్నారు. ఇక మంత్రిగా రంగంలోకి దిగిన తొలిసారే.. రాష్ట్రవ్యాప్త పల్లెపండుగకు పవన్ పిలుపునిచ్చారు. ఈనెల 14 నుండి 20వతేదీ వరకు అన్ని పంచాయతీలలో పంచాయతీ వారోత్స వాలు నిర్వహించాలని ఆదేశించారు. పండుగ అంటే మామూలు పండుగ కాదు వేల కోట్ల రూపాయలతో గ్రామాల అభివృద్ధి బాటకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పల్లె పండుగ అన్ని గ్రామాలలో విజయవంతంగా సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 13,326 గ్రామాలలో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పంతో రూ.4,500 కోట్లు ఖర్చు చేసి.. పల్లెలకు

- మిగతా 2లో..

## రెండు నెలల్లో టెండర్లు

- అమరావతిలో పనులపై సీఆర్‌డీఏ నిర్ణయం



**అమరావతి-సూర్య వాస్తవం:** రాజధాని అమరావతి నగరంలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి కోసం డిపిఆర్ తయారు చేయాలని, నిలిచిపోయిన అన్ని పనులకూ రెండు నెలల్లో టెండర్లు పిలవాలని సిఆర్‌డిఎ 38వ అథారిటీ నిర్ణయించింది. బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యాన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశం సిఆర్‌డిఏకు సంబంధించిన నాలుగు ఆర్థిక సంవత్సరాల ఆడిట్ నివేదికలను ఎజికి సమర్పించేందుకు ఆమోదం తెలిపారు. ఎన్విరాన్‌మెంట్ అండ్ సోషల్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటుకు అథారిటీ ఆమోదం తెలిపింది. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఆలిండియా సర్వీసు అధికారుల భవనాల పాత టెండర్లు రద్దు చేసింది.

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# ట్యాంపరింగ్ సాధ్యం కాదు..!

(మొదటిపేజీ తరువాయి)
తమపై నిందలు అర్థరహితం అంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల ట్యాంపరింగ్, ఎగ్జిట్ పోల్స్‌పై సీఈసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎగ్జిట్‌పోల్స్‌కు శాస్త్రీయత లేదని.. ఎగ్జిట్‌పోల్స్ కేవలం అంచనాలు మాత్రమేనంటూ సీఈసీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రజలను గందరగోళ పరుస్తున్నాయని.. వీటిలో ఎన్నికల సంఘం ప్రమేయం ఉండదంటూ స్పష్టంచేశారు. ఎగ్జిట్‌పోల్స్ ప్రకటనలో స్వీయనియంత్రణ అవసరమన్న సీఈసీ.. ఎగ్జిట్‌పోల్స్ ఆధారంగా తమపై నిందలు వేయడం అర్థరహితమన్నారు. ఈవీఎంలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనని.. సీఈసీ మండిపడ్డరా?. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమని.. 6 నెలల ముందే ఈవీఎం మిషన్లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. పార్టీల ఏజెంట్ల సమక్షంలోనే ఈవిఎంలు ఉపయోగిస్తామని సీఈసీ పేర్కొన్నారు. పోలింగ్‌కు 5రోజుల ముందే బ్యాటరీలు అమరుస్తామని.. మూడెంచల భద్రత మధ్య ఈవీఎంలు ఉంటాయన్నారు. నచ్చని ఫలితాలు వచ్చినప్పుడే ఈవీఎంలపై విమర్శలు చేస్తున్నారని.. ఈవీఎంలలో బ్యాటరీలు ఒకేసారి ఉపయోగిస్తామని వివరించారు.. ఈవీఎంల ట్యాంపరింగ్ అసాధ్యమంటూ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ తోపాటు.. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన 15-30 నిమిషాలలోపు టీవీ ఛానెల్‌లలో చూపించిన ముందస్తు ట్రెండ్‌లను కూడా నమ్మవద్దని సీఈసీ రాజీవ్ కుమార్ సూచించారు. 9.30 తర్వాత అసలైన ట్రెండ్స్ వెలువడతాయని పేర్కొన్నారు. ఎగ్జిట్ పోల్స్ కారణంగా వక్రీకరణ, స్వీయ ఆత్మపరిశీలన అవసరం అంటూ పేర్కొన్నారు.కాగా.. హర్యానాలో ఓటమి షాక్ నుంచి కోలుకోలేకపోతున్న కాంగ్రెస్, ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలపై మరింత ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్‌నేత రషీద్ అల్వీ సంచలన ఆరోపణలు చేశారు. ఇజ్రాయెల్‌కు, మోదీకి, ఇఎంకి లింక్ పెట్టి, కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ పొలిటికల్ బాంబింగ్ చేశారు. ఈవీఎం టెక్నాలజీలో ఇజ్రాయెల్‌కు మంచి నైపుణ్యం ఉందని, ప్రధానికి ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఈవీఎంల ఆట ఎక్కడినుంచైనా ఆడవచ్చునీ, ఎన్నికల ముందే బీజేపీ ఇదంతా చేస్తుందని రషీద్ అల్వీ అనుమానం వ్యక్తం చేశారు. కాగా.. కాంగ్రెస్ ఆరోపణలకు కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ కౌంటర్ ఇచ్చారు. ఈవీఎంలపై వివరణ ఇచ్చిన కేంద్ర ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్.. ఈవీఎంలలో లోపాలు లేవనీ, 100శాతం సేఫ్ అని చెప్పారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ ఆరోపణలకు బీజేపీ నేత షెహజాద్ పూనావాలా కౌంటర్ ఇచ్చారు. ఎన్నికలకు ముందే ఓటమిని కాంగ్రెస్ అంగీకరించిందని పూనావాలా వ్యాఖ్యానించారు. పేజర్లలా ఈవిఎంలను హ్యాక్ చేయవచ్చని కాంగ్రెస్ అంటోందని తప్పుబట్టారు.. తెలంగాణ, కర్నాటకల్లో గెలిచినపుడు మాత్రం ఇఎంల మీద కాంగ్రెస్ ఆరోపణలు చేయలేదన్నారు.ఓటమి అంచున నిలబడిన కాంగ్రెస్, తమ నాయకుడు రాహుల్‌ను కాపాడటానికే ఈవిఎంలపై నిందలేస్తోందని పూనావాలా విమర్శించారు.

# కొలువుతీరిన ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)
**శ్రీనగర్ -సూర్య వాస్తవం:** కేంద్రపాలిత ప్రాంతం జమ్ముకాశ్మీర్‌లో ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వం కొలువుతీరింది. జెకె ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) నేత ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం శ్రీనగర్‌లోని షేర్-ఐ-కాశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ (ఎస్‌కెఐసిసిలో) ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఒమర్ అబ్దుల్లాతో పాటు ఆ పార్టీకి చెందిన ఎనిమిది మంది మంత్రులతో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఇండియా కూటమికి చెందిన నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, కె.కనిమొళి, సుప్రియా సూలెలు హాజరయ్యారు. జమ్ముకాశ్మీర్‌కి ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370 రద్దు, కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించిన అనంతరం ఎన్‌సి మొదటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్‌సితో కాంగ్రెస్ పొత్తు పెట్టుకున్నప్పటికీ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్లాప్ షోను ప్రదర్శించింది. దీంతో ఎన్‌సి ప్రభుత్వానికి కాంగ్రెస్ దూరంగా ఉంది. మంత్రి పదవి ఆఫర్ చేసినా తిరస్కరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# రెండు నెలల్లో టెండర్లు

(మొదటిపేజీ తరువాయి)
పెండింగ్ పనులు రూ.524.70 కోట్లతో పూర్తిచేయాలని టెండర్లు పిలిచేందుకు ఆమోదించింది. ఎపిసిఆర్‌డిఏ ప్రాజెక్టు ఆఫీసు పెండింగ్ పనుల పూర్తికి ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించారు. క్యాపిటల్ సిటీ అభివృద్ధికి ప్రపంచబ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు నుండి రూ.15 వేల కోట్ల రుణం తీసుకోవాలనే ప్రతిపాదనను ఆమోదించారు. సిఆర్‌డిఏ ఏర్పాటైన తరువాత 2017 సంవత్సరం నుండి ఆడిట్ జరగలేదు. వీటికి సంబంధించిన రిపోర్టులు వెంటనే ఎజికి సమర్పించాలని నిర్ణయించారు. రూ.50 వేల కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు కావడంతో ప్రతి నిర్మాణానికి పర్యావరణ అనుమతి అవసరం ఉంది. దీనికోసం ప్రత్యేకంగా ఎన్విరాన్‌మెంట్ అండ్ సోషల్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేయాలనే సిఆర్‌డిఏ నిర్ణయానికి అథారిటీ ఆమోదముద్ర వేసింది. సిఆర్‌డిఏ ప్రాజెక్టు ఆఫీసు పూర్తికి ఎల్‌వన్‌గా నిలిచిన కెసిపి సంస్థకు పనులు అప్పగించాలని అథారిటీ నిర్ణయించింది.

### 34 రోడ్లు, మురుగునీటి కాలువలు

రాజధాని నగరంలో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగంగా 34 రోడ్లు, మురుగునీటి కాలువలు, నీటి సరఫరా నెట్‌వర్కు, పవర్ సదుపాయాలు, వరద నివారణ పనులు, పాలవాగు, కొండవీటివాగు కాలువ నిర్మాణాలు చేపట్టనున్నారు. అలాగే శాఖమూరు, నీరుకొండ, కృష్ణాయపాలెంలో రిజర్వాయర్లను విస్తరించాలని నిర్ణయించారు. వరద నీటి నిర్వహణ కోసం ప్రస్తుతం ఉండవల్లి వద్ద ఉన్న లిఫ్టును పెంచాలని, వైకుంఠపురం వద్ద రెండో లిఫ్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గతంలో నిలిచిపోయిన పనుల పరిస్థితిని అంచనా వేసేందుకు టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని టెండర్లు ఆర్‌వి అసోసియేట్స్ దక్కించుకుంది. అమరావతికి సంబంధించి అన్ని టెండర్లు నవంబరు, డిసెంబర్‌లోగా పూర్తవుతాయి.

### జనవరిలోపు అసెంబ్లీ, సచివాలయ టెండర్లు

అసెంబ్లీ, సెక్రటేరియట్ పనులకు అవసరమైన టెండర్లను జవనరిలోపు పిలుస్తామని ఈ సమావేశ నిర్ణయాలను మీడియాకు వివరించిన పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఈ పనులన్నీ రెండేళ్లలో పూర్తవుతాయని తెలిపారు. ఐకానిక్ భవనాలు రెండున్నరేళ్లలో పూర్తవుతాయని పేర్కొన్నారు. అసైన్డ్ రైతులకూ కౌలు వేశామని పేర్కొన్నారు. ఇంకా 1400 మందికి ఇవ్వాలి ఉందని చెప్పారు. గతంలో భూములు ఇచ్చిన వారికి లాటరీ పద్ధతిలో పదిరోజుల్లో ప్లాట్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది. అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పూర్తయిందని, సింగపూర్ గవర్నమెంటును రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం చేసే అంశంపై ఇంకా మాట్లాడాల్సి ఉందని చెప్పారు. కరకట్టరోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని నిర్ణయించామని చెప్పారు. దీనిపై లీ అనే సంస్థ అధ్యయనం చేస్తోందని వివరించారు. కొత్తగా 200 ఎకరాలు పూలింగులో ఇచ్చారని, ఇవ్వనివారి భూములకు సేకరణ నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి చెప్పారు.

# ఏపీలో కొత్తగా ఆరు పాలసీలు..!

(మొదటిపేజీ తరువాయి)
చూస్తున్నామన్నారు. ఉద్యోగాలకు, ఉపాధి, చదువుకున్న పిల్లల భవిష్యత్తు కోసం తమ ప్రభుత్వం కొత్త విధానాలు రూపొందిస్తుందన్నారు. ఏపీ యువత థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు.

### ఉద్యోగాలు కల్పించాలి..

నాలెడ్జ్ ఎకనమీలో ప్రపంచానికి సేవలు అందిచడంతో పాటు ఉపాధి కల్పించడమే కాకుండా డబ్బులు సంపాదించే మార్గం వచ్చిందని, అందుకే వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్యూనర్ నినాదంతో ముందుకెళ్తున్నామని చంద్రబాబు తెలిపారు. యువత ఉద్యోగాలు చేయడం కాదని, ఉద్యోగాలు కల్పించే వ్యక్తులుగా మారాలన్నారు. 25 ఏళ్లకంటే ముందు ఎన్నో పబ్లిక్ పాలసీలు తీసుకొచ్చామని, వీటిలో ఒకటి ఐటీ పాలసీ అని తెలిపారు. ఈ పాలసీ వచ్చినప్పుడు ఎన్నో ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటుచేశామని, ఎన్నో కంపెనీలను తీసుకొచ్చామన్నారు. ప్రపంచంలో ఎన్నో ప్రఖ్యాత సంస్థలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరు పాలసీలు రానున్న రోజుల్లో రాష్ట్ర, యువత భవిష్యత్తుకు సంబంధించి పెనుమార్పులు రానున్నాయన్నారు. అదే సమయంలో రాష్ట్ర ప్రగతినే మారుస్తుందన్నారు. ఆరు పాలసీలకు సంబంధించిన పూర్తి వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎం తెలియజేశారు.

### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

ఏపీలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నీతి, నిజాయితీగా వ్యాపారం ఎలా చేయాలనేదానికి రతన్ టాటా నిదర్శనమన్నారు.

ఉత్తరాంధ్రలో విశాఖపట్టణం, ఉభయ గోదావరి జిల్లాలకు రాజమండ్రి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విజయవాడ లేదా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరుకు తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలుకు సంబంధించి అనంతపురంలో ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటుచేస్తామన్నారు. ప్రధాన కేంద్రం అమరావతిలో ఉంటుందని.. మిగతా ఐదు జోన్లలో ఐదు కేంద్రాలను రతన్ టాటా పేరుతో ఏర్పాటుచేస్తామని చంద్రబాబు తెలిపారు.

# సూపర్ హిట్ జోడీ

(మొదటిపేజీ తరువాయి)
వెలుగులు నింపనున్నారు. అంతేకాదు జాబ్ కార్డు ఉన్న ఏ ఉపాధి హామీ కూలీ కూడా ఖాళీగా ఉండరాదన్నది కూడా పవన్ లక్ష్యం. అందుకే గ్రామసభలు నిర్వహిస్తూ.. ఎక్కడికక్కడ అభివృద్ధి ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నారు అధికారులు.ఇలా పవన్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతంగా సాగుతోంది. అంతే ప్రజా స్పందన కూడా వస్తోంది.

అందుకే కాబోలు సుధీర్ఘ రాజకీయ చరిత్ర గల సీఎం చంద్రబాబు తాజాగా ప్రకటన విడుదల చేశారు. పవన్ ను అభినందిస్తూ.. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పేందుకు చాలా సంతోషిస్తున్నానంటూ చంద్రబాబు ప్రకటించారు. అయితే పవన్ మాత్రం తన సినిమా డైలాగ్ మాదిరిగా.. తగ్గేదెలే అంటూ తనదైన స్టైల్ లో పాలనా అంశాలపై దృష్టి సారించి దూసుకుపోతున్నారు.

# 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ

(మొదటిపేజీ తరువాయి)
విశ్వవిద్యాలయంలో తొలగించిన 30 మంది బోధనేతర సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని విన్నవించారు. వినతులలో చాలా వరకూ వైసీపీ హయాంలో జరిగిన భూకబ్జాలపైనే వచ్చాయి. అందరి సమస్యలు విన్న మంత్రి, వీలైనంత త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.



# నిమ్స్‌లో 10 నెలల్లో 101 కిడ్నీ మార్పిడి సర్జరీలు

- ఆరోగ్యశ్రీ కింద పూర్తిగా ఉచితం
- డాక్టర్లు, సిబ్బందిని అభినందించిన మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** 10 నెలల్లోనే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేసిన ప్రభుత్వ దవాఖానగా నిమ్స్ హాస్పిటల్ అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకూ 101 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేశామని నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప ప్రకటించారు. బుధవారం నిమ్స్ ఆస్పత్రిలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో 55 కిడ్నీలను బాధిత పేషెంట్ల కుటుంబ సభ్యులు దానం చేయగా, ఇంకో 46 కిడ్నీలను బ్రెయిన్ డెత్ కేసుల నుంచి సేకరించి పేషెంట్లకు అమర్చినట్టు వివరించారు. 4 లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు, ఒక హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ కూడా చేశామని ఆయన వెల్లడించారు. ఈ సర్జరీలు అన్నీ ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా చేశామన్నారు. పేషెంట్లకు అవసరమైన మెడిసిన్ కూడా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పూర్తి సహకారంతో తాము ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్యాకేజీల ధరలను కూడా సవరించడంతో, పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించగలుగుతున్నామని ఆయన చెప్పారు.

### మంత్రి అభినందనలు

ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు చేసి వందల మందిని కాపాడిన నిమ్స్ డాక్టర్లు, సిబ్బందిని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. నిమ్స్‌తో పాటు, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లోనూ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ప్యాకేజీలను సవరించి, ట్రాన్స్‌ప్లాంటేషన్ పేషెంట్లకు జీవితకాలం అవసరమైన మెడిసిన్‌ను ఉచితంగా అందజేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు.

# స్కిల్ డెవలప్మెంట్ కేసులో సీఎం చంద్రబాబుకు ఊరట?

**అమరావతి-సూర్య వాస్తవం:** స్కిల్ కేసులో కేసులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఈడీ క్లీన్ చిట్ ఇచ్చింది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2023 సెప్టెంబర్ 9న స్కిల్ కేసులో అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో 53 రోజుల తర్వాత ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఈడీ అధికారులు దాఖలు చేసిన చార్జ్‌షీట్ లో డిజైన్ టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇతర సంస్థలకు చెందిన రూ. 23.5 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. సెమెన్స్ భాగస్వామ్‌తో ప్రభుత్వ స్కిల్ అండ్ ఎంటర్ ప్రైన్యూర్ షిప్ డెవలప్ మెంట్ ప్రాజక్టులో నిధుల దుర్వినియోగానికి చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేదని ఈడీ స్పష్టం చేసింది. చంద్రబాబు ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించ డానికి రెండు నెలల ముందు అంటే ఏప్రిల్ 5న విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టులో చంద్రబాబుతో పాటు మరికొందరిపై సీఐడీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. నిధుల మళ్లింపు కోసం ఎంట్రీ ప్రొవైడర్ల సేవలను తీసుకున్నారని, ఇందుకు వారికి కమిషన్ చెల్లించారని చెప్పారు. డిజైన్ టెక్ సిస్టమ్స్ కు చెందిన రూ. 31.2 కోట్ల ఫిక్స్ డ్ డిపాజిట్లను ఈడీ జప్తు చేసింది.

# మసీదులో జైశ్రీరాం నినాదాలు మత విశ్వాసాలను దెబ్బతీయవు

(మొదటిపేజీ తరువాయి)
వెలువరించింది.దసంబంధిత ప్రాంతంలో హిందువులు, ముస్లింలు సామరస్యంగా జీవిస్తున్నారని ఫిర్యాదుదారు స్వయంగా చెప్పారని ధర్మాసనం పేర్కొంది. పిటిషన్‌దారులపై తదుపరిచర్యలు తీసుకోమని ఆదేశించడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను సూచిస్తూ.. ఏదైనా మరియు ప్రతి చర్య ఐపిసి 295 ఎ కింద నేరం కాదని పేర్కొంది. గతేడాది సెప్టెంబర్ 24న రాత్రి 10.50 గంటలకు ఇద్దరు వ్యక్తులు మసీదులోకి చొరబడి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అక్కడున్న వారిపై బెదిరింపులకు పాల్పడ్డారు. నిందితులపై ఐపిసి సెక్షన్స్ 447 (క్రిమినల్ అతిక్రమణ), 505 (దుష్ప్రచారానికి దారితీసే ప్రకటనలు), 506 (నేరపూరిత బెదిరింపు), 34 (నేరానికి పాల్పడటం), 295 ఎ (మతపరమైన భావాలను రెచ్చగొట్టడం) వంటి సెక్షన్స్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదు నమోదు కాగానే మొదట నిందితులను గుర్తు తెలియని వ్యక్తులుగా పేర్కొని అనంతరం పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఫిర్యాదును సవాలు చేస్తూ నిందితులు కర్ణాటక హైకోర్టులో అప్పీల్ చేశారు.

# శామ్‌సంగ్ కార్మికుల విజయం

### - దిగొచ్చిన ప్రభుత్వం.. డిమాండ్లకు అంగీకారం

**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం:** చెన్నైలో శామ్‌సంగ్ కార్మికుల పోరాటం.. చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించింది. చారిత్రాత్మక విజయం సాధించినందుకు శామ్‌సంగ్ కార్మికులకు సిఐటియు అభినందనలు తెలిపింది. కార్మికవర్గ పోరాటాల సమకాలీన చరిత్రలో శామ్‌సంగ్ ఇండియా కార్మికులు పోరాటం దుష్ట పాలనకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప ప్రత్యక్ష కార్మికవర్గ చర్య అని సిఐటియు పేర్కొంది. వేతనాలు పెంచాలని, యూనియన్‌ను గుర్తించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సెప్టెంబరు 11న సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు సిఐటియు మద్దతుగా నిలిచింది. అలాగే సిపిఎంతో సహా ఇతర వామపక్షలు సమ్మెకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి. తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబుదూర్ ప్లాంట్‌లో శామ్‌సంగ్ కార్మికులు 37 రోజులపాటు సాగిన వీరోచిత పోరాటం ప్రభుత్వంతో చర్చల తరువాత విజయవంతమైంది. బుధవారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో సమ్మెను విరమించాలని నిర్ణయించారు. కార్మికులందరూ గురువారం (అక్టోబరు 17) విధుల్లో చేరాలని పేర్కొన్నారు. శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్‌గా ఏర్పడిన ఈ మొత్తం ఐదు నెలల కాలంలో వేతనం కోల్పోవడమే కాకుండా యాజమాన్య బెదిరింపులు, పోలీసుల అరెస్టులు, చిత్రహింసలను వీరోచితంగా, ధైర్యంగా ఎదుర్కొన్న ఉద్యోగులందరికీ సిఐటియు విప్లవాత్మక శుభాకాంక్షలు తెలిపింది. చెన్నైలోని శ్రీపెరంబుదూర్‌కు చెందిన శామ్‌సంగ్ వర్కర్స్ చెరగని అధ్యాయాన్ని సృష్టించారని, దేశ శ్రామికవర్గ ఉద్యమం అద్భుతమైన చరిత్రకు నాంది పలికారని తెలిపింది. అలాగే సిఐటియు నేతృత్వంలోని శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్‌ఐడబ్ల్యుయు) కార్మికులు సాధించిన విజయానికి అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) విప్లవాభిందనాలు తెలిపింది. ఈ విరోచిత పోరాటానికి నాయకత్వం వహించిన సిఐటియుకు ఎఐకెఎస్ అభివందనాలు తెలిపింది. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ప్రకటన విడుదల చేశారు.

శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ నేత ముత్తుకుమార్ మాట్లాడుతూ.. 'పెరిగిన వేతనాలు, వైద్య బీమా, మెరుగైన సౌకర్యాలు వంటి అన్ని కీలక డిమాండ్లపై కార్మికులతో చర్చలు జరపాలని శామ్‌సంగ్ యాజమాన్యం నిర్ణయించినందున మేము నిరసనను విరమించాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి ఆ చర్చలు కొనసాగుతాయి' అని ఆయన చెప్పారు. మంగళవారం తమిళనాడు కార్మికశాఖ అధికారులతో నిరసన తెలుపుతున్న కార్మికుల ప్రతినిధులు సమావేశమయ్యారు. సమావేశం అనంతరం రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టిఆర్‌బి రాజా మాట్లాడుతూ.. సమ్మెలో ఉన్న కార్మికులు వెంటనే విధుల్లో చేరాలని నిర్ణయించుకున్నారని, సమ్మెలో పాల్గొన్నందుకు కార్మికులను బలిపశువులను చేయకూడదని శామ్‌సంగ్ అంగీకరించిందని తెలిపారు. యాజమాన్యానికి పూర్తిగా సహకరించేందుకు కార్మికులు అంగీకరించారని, వారు దాఖలు చేసిన డిమాండ్ల చార్టర్‌పై సామ్‌సంగ్ లిఖితపూర్వక సమాధానం దాఖలు చేస్తుందని ఆయన అన్నారు. సమ్మెను విరమించాలన్న సిఐటియు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు శామ్‌సంగ్ ఒక ప్రకటన విడుదల చేసింది. 'సమ్మెలో పాల్గొన్న కార్మికులపై మేము చర్యలు తీసుకోం. చెన్నై ఫ్యాక్టరీని పని చేయడానికి గొప్ప ప్రదేశంగా మార్చడానికి మా కార్మికులతో కలిసి పని చేయడానికి మేం కట్టుబడి ఉన్నాం' అని ప్రకటనలో పేర్కొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

## సంపాదకీయం

# ప్రతి ఇద్దరిలో ఒకరు షాపింగ్

భారతదేశంలో అతి పెద్ద పండుగలు దసరా, దీపావళి ఇప్పటికే దసరా సరదా తీరింది. మరికొన్ని రోజుల్లో దీపావళి ధమాకా మొదలవుతుంది. వెలుగుల పండుగను జరుపుకోవడానికి వ్యాపారులు, కస్టమర్లు ఇద్దరూ ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ఫెస్టివ్ సీజన్‌లో (రాఖీ పండుగ నుంచి దీపావళి వరకు) కొన్ని లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరిగే అవకాశం ఉంది. 'కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్' జాతీయ ప్రధాన కార్యదర్శి, చాందినీ చౌక్ ఎంపీ ప్రవీణ్ ఖండేల్‌వాల్ చెప్పిన ప్రకారం... ప్రస్తుత పండుగ సీజన్ ముగిసేసరికి మన దేశంలో దాదాపు 70 కోట్ల మంది ప్రజలు షాపింగ్ చేస్తారు. అయితే.. రూ.500 లేదా అంతకంటే తక్కువకు కొనుగోలు చేసేవాళ్ల కోకొల్లలుగా ఉండగా, వేలు ఓ లక్షలు ఖర్చు పెట్టే వ్యక్తులు తగ్గారట. అంటే, భారతీయ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తోంది పేద ప్రజలేనని మరోమారు స్పష్టమైంది.అంమె, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న 70 నగరాల్లో ఇటీవల సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా వ్యాపారులు వినియోగదారుల పండుగ కోరికలు తీర్చడానికి సిద్ధంగా ఉన్నారు. రాఖీ పండుగ, వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా దేశవ్యాప్తంగా మార్కెట్‌లు కస్టమర్లతో కళకళలాడాయి. జనమంతా కలిసి భారీగా కొనుగోళ్లు జరిపిన తీరును పరిశీలిస్తే, ఈ ఏడాది పండుగ సీజన్‌లో రూ. 4.25 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉంది. గతేడాది, ఇదే సమయంలో దాదాపు రూ. 3.50 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది.స్థూల అంచనా ప్రకారం, రూ. 4.25 లక్షల కోట్ల వ్యాపారంలో దాదాపు 13 శాతం ఆహారం ఓ కిరాణా, 9 శాతం ఆభరణాలు, 12 శాతం వస్త్రాలు, 4 శాతం డ్రై ఫ్రూట్స్, స్వీట్లు ఓ చిరుతిళ్లు, 3 శాతం గృహోపకరణాలు ఓ సౌందర్య సాధనాలు, 8 శాతం ఎలక్ట్రానిక్స్ ఓ మొబైల్స్, 3 శాతం పూజా సామాగ్రి, 3 శాతం వంటగది సామగ్రి, 2 శాతం మిఠాయిలు ఓ బేకరీ, 8 శాతం బహుమతులు, 4 శాతం ఫర్నిచర్, మిగిలిన 20 శాతం ఆటోమొబైల్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్, బొమ్మలు, ఇతర వస్తువులు, సేవలపై ఖర్చు చేయవచ్చని భావిస్తున్నారు.ప్రస్తుత పండుగ సీజన్‌లో, ఒక్క ఢిల్లీలోనే ట్రేడ్ ఫిగర్ రూ.75,000 కోట్లను దాటే అవకాశముంది. పండుగల సీజన్ ముగిసిన వెంటనే పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతుంది. ఆ సమయంలోనూ దేశవ్యాప్తంగా వ్యాపారులు పెద్దసంఖ్యలో లావాదేవీలను ఆశిస్తున్నారు. ఫెస్టివ్ సీజన్ తరవాతోనే, వెడ్డింగ్ సీజన్‌లోనూ గిఫ్ట్ ఆర్టికల్స్, స్వీట్లు ఓ స్నాక్స్, డ్రై ఫ్రూట్స్, కూల్‌డ్రింక్స్, రెడీమేడ్ ఫుడ్, బొమ్మలు, కంప్యూటర్లు ఓ ఐటీ పరికరాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు, హార్డ్‌వేర్, ఆటోమొబైల్స్, ఆభరణాలు, వస్త్రాలు, కిచెన్ సామగ్రి, బాణసంచా, ఫర్నిచర్, గృహాలంకరణ వస్తువులు, చెప్పులు, సౌందర్య సాధనాలు, స్టేషనరీ, పండ్లు, పూలు, పూజా సామాగ్రి, మట్టి పాత్రల వంటి సంప్రదాయ మట్టి వస్తువులు, దేవుళ్ల పటాలు, విగ్రహాలు, పెయింట్స్, ఫ్యాషన్ వస్తువులు, ఈటింట వస్తువులు, కిరాణా సరుకులు వంటివి భారీగా అమ్ముడవుతాయి. పండుగ సేల్స్ ప్రారంభం.. దసరా, దీపావళి సందర్భంగా ప్రారంభమైన ఈ ఆన్ లైన్ సేల్స్‌లో సాధారణంగానే భారీ ఆఫర్లు అందుబాటులో ఉంటాయి. అయితే ఈ డీల్స్ నుంచి మరింత లాభపడే అవకాశం వినియోగదారులకు ఉంటుంది. అందుకే స్మార్ట్ షాపింగ్ చేయాలి. అలా చేయడం ద్వారా అక్కడ అందించే సాధారణ తగ్గింపుతో పాటు పలు క్యాష్ బ్యాక్ లు, రివార్డులు అదనంగా పొందుకునే అవకాశం ఉంటుంది. క్రెడిట్, డెబిట్ కార్డులు వాడాలి.. షాపింగ్ చేసేటప్పుడు క్రెడిట్, డెబిట్ కార్డులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మీరు షాపింగ్ కోసం ఆ కార్డులను ఉపయోగిస్తే.. ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు డిస్కౌంట్‌లను అందిస్తున్నాయి. తద్వారా ఎక్కువ మొత్తంలో ఆదా చేసుకునే అవకాశం ఉంటుంది. ఫ్లిప్‌కార్ట్‌లో యాక్సిస్ బ్యాంక్ కార్డ్, అమెజాన్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ వంటివి పలు ప్రయోజనాలను అందిస్తున్నాయి. అమెజాన్ సేల్లో ఎస్బీఐ కార్డులను వాడటం వల్ల 10శాతం తక్షణ తగ్గింపును అందుకునే అవకాశం ఉంది.ఎక్స్ఛేంజ్ ఆఫర్లు.. మీరు మీ పాత ఫోన్‌కి బదులుగా కొత్త ఫోన్ కొనడానికి కొంత తగ్గింపును పొందినట్లయితే, దీని కంటే మెరుగైనది ఏముంటుంది. ఈ తగ్గింపును పొందడానికి మీరు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను ఉపయోగించుకోవచ్చు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల పండుగ సేల్‌లో పలు ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు అందుబాటులో ఉన్నాయి.ఒక వస్తువును కొనుగోలు చేసే సమయంలో ఆ వస్తువు వాస్తవ ధర.. ఆఫర్ ధరలో వ్యత్యాసం చూడాలి. అలాగే వివిధ వెబ్ సైట్లలో ఆ వస్తువు ధరను పోల్చి చూడాలి. దానిపై ఆఫర్లు, క్యాష్ బ్యాక్ వంటివి చూసుకోవాలి. దేనిలో అధికంగా లాభపడతామో ఆ ప్లాట్ ఫారం నుంచి కొనుగోలు చేయాలి.విక్రయానికి ముందస్తు యాక్సెస్.. సేల్లో కొన్ని వస్తువులపై మంచి ఆఫర్లు ఉంటాయి. కానీ చాలా తక్కువ స్టాక్ మాత్రమే ఉంటుంది. అలాంటి సమయంలో వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. సాధారణంగా ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌కు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ఉన్న కొనుగోలుదారులకు ఈ అవకాశం ఉంటుంది. అమెజాన్ ప్రైమ్ సభ్యులు ఒక రోజు ముందుగానే సేల్‌కు యాక్సెస్‌ను పొందినట్లు, ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు కూడా అదే రకంగా అవకాశం ఇస్తారు.ఫెస్టివ్ సీజన్, వెడ్డింగ్ సీజన్‌లో దేశవ్యాప్తంగా జరిగే వేలాది ఫంక్షన్ల కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బాంకెట్ హాల్స్, క్యాటరింగ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, క్యాబ్ సర్వీస్, డెలివరీ సెక్టార్, ఆర్టిస్టులు, సేవల రంగానికి సంబంధించిన ఇతర వర్గాలు కూడా భారీగా లాభపడబోతున్నారు



# అమరావతికి కొత్త కళ

అమరావతి-సూర్య వాస్తవం

అమరావతికి కొత్త కళ వస్తోంది. దాదాపు జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి కావడంతో.. అమరావతి రాజధాని యథాస్థానానికి చేరుకోనుంది.డిసెంబర్ నుంచి అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్ల రూపాయల సాయాన్ని బడ్జెట్లో ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు నిధుల నుంచి సర్దుబాటు చేయించింది. ఈ నిధులు సైతం విడుదల కానున్నాయి. పలుమార్లు అమరావతిని సందర్శించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు రుణం మంజూరుకు ఆమోదముద్ర వేశారు. ఇది పూర్తిస్థాయి కేంద్రం సర్దుబాటు చేసే నిధులు. కేంద్రమే హామీ ఉంటుంది.. రాష్ట్ర ప్రభుత్వం పది శాతం మాత్రమే భరించాల్సి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఆ పది శాతం నిధులు కూడా వేరే విధంగా సర్దుబాటు చేసేందుకు కేంద్రం ముందుకొచ్చినట్లు తెలుస్తోంది. దీంతో నిధుల సమస్య లేకుండా అమరావతిని ప్రారంభించాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా దాదాపు తుది దశకు చేరుకున్నాయి. వారం పది రోజుల్లో పూర్తికానున్నాయి. పూర్వంలాగే మాత్రం అమరావతి యథా స్థానానికి వచ్చినట్టే. 2019 ఎన్నికల నాటికి అమరావతి రాజధాని నిర్మాణం ఏ స్థాయిలో ఉండేదో.. అదే స్థానంలోకి రానుందన్నమాట.ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత రోజు నుంచి అమరావతికి ఒక రకమైన కొత్త శోభ వచ్చింది. ప్రధాన కార్యాలయాల చెంతన జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయి. రాజధాని ప్రాంతంలో విద్యుత్ లైట్లు వెలిగాయి. సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన రోజు విద్యుత్ దీప కాంతులతో అమరావతి ప్రాంతం కళకళలాడింది. కూటమి అధికారంలోకి వస్తే అమరావతిని రాజధానిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిందే తడవుగా పనులు ప్రారంభించారు సీఆర్డీఏ అధికారులు. మరోవైపు ఆగస్టులో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించారు. ఎందుకు గాను 36 కోట్ల రూపాయల టెండర్లను ఖరారు చేసి కాంట్రాక్టర్లకు పని బాధ్యతలను అప్పగించారు. ప్రస్తుతం 96% పనులు పూర్తయినట్లు తెలుస్తోంది.. వారం పది రోజుల్లో మిగతా పనులు కూడా పూర్తవుతాయని సీఆర్డీఏ అధికారులు చెబుతున్నారు.గత ఐదేళ్లుగా అమరావతిని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విడిచిపెట్టింది. అప్పట్లో రైతుల నుంచి చంద్రబాబు సర్కార్ 33 వేల ఎకరాలను సేకరించింది. అలా సేకరించిన భూమిని వేరే అవసరాలకు వాడుకోవాలని జగన్ సర్కార్ భావించింది. అదే సమయంలో అమరావతి ప్రాంత రైతులు సుదీర్ఘకాలం పోరాటం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధానిపై ఫోకస్ పెట్టడం, కేంద్రం సైతం ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయడంతో.. అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతాయని భావిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే వేగవంతమైన చర్యలు కనిపిస్తున్నాయి.వాస్తవానికి అమరావతి జంగిల్ క్లియరెన్స్ పనులను ఎన్సిసి అనే సంస్థ దక్కించుకుంది. 36 కోట్ల రూపాయల వ్యయంతో ఈ పనులు ప్రారంభించింది. అమరావతి ప్రాంతంలో 24 వేల ఎకరాల భూమిని 99 గ్రిడ్స్ గా విభజించి 400 యంత్రాలతో ఈ పనులు చేపట్టారు. తొలగించిన ముళ్ల చెట్లు ఎండిపోయిన తర్వాత ముక్కలుగా కత్తిరించనున్నారు. ఇందుకుగాను హైదరాబాదు నుంచి ఎనిమిది ప్రత్యేక యంత్రాలను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. వైసిపి హయాంలో చిట్టడివిలా మారిన రాజధాని ప్రాంతం.. నేడు రహదారులు, భవనాలతో కనిపిస్తుండడం విశేషం.



# ఎమ్మెల్యేలకు బాబు మార్క్ క్లాస్..

విజయవాడ-సూర్య వాస్తవం

ఏపీలో మద్యం నూతన పాలసీ విధానాన్ని ప్రభుత్వం రేపటినుండి ప్రవేశపెడుతున్న విషయం అందరికి తెలిసిందే. అయితే అందుకు సంబంధించి ఇప్పటికే నూతన విధాన ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను స్వీకరించి.. లాటరీ పద్దతిని సైతం అన్ని జిల్లాలలో అధికారులు నిర్వహించారు. ఈ లాటరీ పద్దతి కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించగా.. పలుచోట్ల జరిగిన ఘటనల ఆధారంగా ప్రభుత్వం సీరియస్ అయింది. పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు.. పరోక్షంగా మద్యం దుకాణాలను దక్కించుకున్న వారిని బెదిరిస్తున్నట్లు సమాచారం అందుకున్న సీఎం చంద్రబాబు.. తానే రంగంలోకి దిగి.. పలువురు ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నట్లు సమాచారం.ఏపీలోని అన్ని జిల్లాలకు సంబంధించి మద్యం షాపుల లైసెన్సుల కోసం 89,882 దరఖాస్తులు వచ్చిన విషయం అందరికి తెలిసిందే. మొత్తం 3396 మద్యం దుకాణాలకు లాటరీ పద్దతిన షాపుల లైసెన్సులను అధికారులు ప్రకటించేశారు. ఈ లాటరీ పద్దతి ద్వారా సుమారు 300 మందికి పైగా మహిళలు సైతం షాపులను దక్కించుకోవడం విశేషంఅయితే శ్రీ సత్య సాయి జిల్లాలో ఓ వ్యక్తి మద్యం దుకాణాన్ని లాటరీ ద్వారా దక్కించుకున్న వెంటనే.. బయటకు వచ్చిన క్రమంలో అదృశ్యమయ్యాడు. వెంటనే అతని భార్య పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసి.. తన భర్త ఆచూకీ కనుగొనాలని పోలీసులను కోరింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కాగా.. సదరు వ్యక్తి అదృశ్యం వెనుక.. టీడీపీ నేతలు ఉన్నట్లు వైసీపీ జోరుగా ప్రచారం సాగిస్తోంది. అంతేకాకుండా పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు.. పరోక్షంగా ఉంటూ మద్యం షాపులను దక్కించుకునేందుకు ప్రయత్నించారన్న వార్తలు సైతం పలు జిల్లాలలో వినిపించాయి.ఇప్పటికే మద్యం, ఇసుక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని సీఎం చంద్రబాబు పలుమార్లు ఎమ్మెల్యేలకు సూచించారు. తాజాగా మద్యం షాపుల లైసెన్సులకు సంబంధించి పలువురు టీడీపీ ఎమ్మెల్యేల పేర్లు వినిపించడంతో.. సాక్షాత్తు సీఎం చంద్రబాబు నేరుగా ఫోన్ చేసి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, మద్యం షాపులను దక్కించుకున్న వారికి ఎవరైనా అవరోధం కలిగిస్తే.. ఊరుకునే ప్రసక్తే లేదంటూ చంద్రబాబు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇంటెలిజెన్స్ వర్గాల నుండి అందుకు సంబంధించిన నివేదిక తెప్పించుకుని, చంద్రబాబు తన వద్ద ఉంచుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.ఈనెల 18వ తేదీన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో సీఎం చంద్రబాబు భేటీ కానుండగా.. మద్యం వ్యవహారంలో జోక్యం చేసుకున్న ఎమ్మెల్యేలకు స్పెషల్ క్లాస్ ఉంటుందని టీడీపీ వర్గాలు తెలుపుతున్నాయి. కాగా ఈ భేటీలో పార్టీ బలోపేతం కావడంపై చర్చించడం, త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలపై టీడీపీ నేతలను సమాయత్తం చేసేందుకు సీఎం కీలక సూచనలు చేయనున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పరిపాలన సాగుతున్నందున, ఎవరైనా టీడీపీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడితే వేరే పార్టీ నేతలకు సమాధానం ఇచ్చేస్థాయికి రాకూడదన్నది టీడీపీ అధిష్ఠానం అభిప్రాయంగా తెలుస్తోంది. గీత దాటితే సహించని నైజం గల చంద్రబాబు.. ఈ విషయంలో కాస్త సీరియస్ గానే ఉన్నారని సమాచారం.




# తెలంగాణలో రాడార్ రాజకీయం....

హైదరాబాద్-సూర్య వాస్తవం

తెలంగాణలో దామగుండం నేవీ రాడార్ స్టేషన్ కథ చాలా పెద్దదే. అయితే ఈ రాడార్ స్టేషన్ వద్దే వద్దు అని బీఆర్ఎస్ వాదిస్తోంది. సముద్రమే లేని తెలంగాణలో అసలు నేవీ రాడార్ స్టేషన్ అవసరమా? అడవిని నరికి కట్టడం ఎంత వరకు కరెక్ట్? రేడియేషన్ తో జనమంతా ఏమైపోవాలి? ఇలాంటి ప్రశ్నలను గత పదేళ్లు అధికారంలో ఉండి అన్ని అనుమతులు ఇచ్చిన వారు ప్రశ్నిస్తున్న మాట. తీరా కథ క్లైమాక్స్ కు వచ్చే సరికి మాత్రం ప్లేట్ ఫిరాయించడమే అసలు ట్విస్ట్. ఏదో జరగరానిది జరిగిపోతోందన్న సీన్ క్రియేట్ చేసే పనిలో బిజీగా ఉన్నారు గులాబీ నేతలు.దామగుండం నేవీ రాడార్ స్టేషన్ నమూనా ఇది. అడవికి పెద్దగా నష్టం లేకుండా..., పల్లెలను, జనాన్ని డిస్టర్బ్ చేయకుండా వస్తున్న ప్రాజెక్ట్ ఇది. కానీ ఏదో జరగరానిది జరిగిపోతోందని బీఆర్ఎస్ నేతలు వాదనలు వినిపిస్తున్నారు. అడ్డుకుంటాం, పోరాటాలు చేస్తాం.. తిరగబడుతాం అని డైలాగ్ లు కొడుతున్నారు. ఇక్కడే అసలు ఇంట్రెస్టింగ్ పాయింట్ ఉంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ రెండూ కంప్లీట్ అపోనెంట్స్. ఇక్కడ జాగ్రత్తగా గమనిస్తే కేవలం పొలిటికల్ మైలేజ్ కోసం అయితే గనుక కాంగ్రెస్ ప్రభుత్వం నేవీ రాడార్ స్టేషన్ కు నో చెప్పేయాలి. మాకు వద్దే వద్దు అని తెగేసి చెప్పాలి. కానీ అలా జరగలేదు. ఎందుకంటే ఇక్కడ దేశ ప్రయోజనాలు ముఖ్యం. అలాగే రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం జరగకుండా చూసుకోవడం ముఖ్యం. అందుకే సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ రాజకీయాలను పూర్తిగా పక్కన పెట్టి దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై చొరవ తీసుకున్నారు. కానీ ఆశ్చర్యంగా గత పదేళ్లలో అన్ని రకాల అనుమతులు ఇచ్చి, జీవోలు రిలీజ్ చేసిన బీఆర్ఎస్ నేతలే ఇప్పుడు రాజకీయం చేసే పనిలో ఉన్నారు. సో ఇక్కడ దూద్ కా దూద్, పానీకా పానీ ప్రజలందరూ తెలుసుకోవాల్సిన పాయింట్ దామగుండం విషయంలో రాజకీయం చేయాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికే మొదటి ఆప్షన్ ఉండేది. కానీ ప్రతీది రాజకీయం చేయడం కరెక్ట్ కాదు. దేశ రక్షణ అవసరాలు కూడా ముఖ్యమే. ఇదే సూత్రంతో కాంగ్రెస్ సర్కార్ నేవీ రాడార్ స్టేషన్ కు అనుమతి ఇచ్చింది. ఇప్పుడు అంతటా నడుస్తున్న ట్రెండ్ ఏంటంటే అదీ ఉండాలి. ఇదీ ఉండాలి. అంటే రాడార్ స్టేషన్ అవసరం. అలాగే పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం కూడా అవసరమే. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ అటు నేవీ, ఇటు రాష్ట్ర అటవీ శాఖ పక్కాగా రాడార్ స్టేషన్ కు ప్లానింగ్ చేశాయి. డిజైన్ చూస్తేనే మ్యాటర్ చాలా వరకు అర్థమవుతుంది కూడా.దామగుండంపై ఒకసారి బీఆర్ఎస్ వెర్షన్ చూద్దాం. దామగుండం ప్రాజెక్టుకు దశలవారీగా అనుమతులు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే. కానీ ఇప్పుడు హఠాత్తుగా ప్లేట్ మార్చేశారు. కేటీఆర్ చెబుతున్న విషయాలు ఏంటంటే రాడార్ ఏర్పాటుతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 2,900 ఎకరాల అటవీ ప్రాంతంలో 12 లక్షల చెట్లను నేలమట్టం చేయబోతున్నారన్నారు. జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని తెలంగాణలోనే ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు.



# ఇక అమరావతి పరుగులే...




**విజయవాడ– సూర్య వాస్తవం:**అమరావతి రాజధానిగా ప్రజలు ఎన్నికల ఫలితాల ద్వారా ఓ స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అయితే ఇప్పుడు అసలు సమస్య గతంలో ప్రభుత్వం అనుకున్న విధంగా అమరావతిని నిర్మించగలదా అని. ఎందుకంటే ఐదేళ్ల పాటు అమరవతి ఎక్కడిదక్కడే ఉంది. అంటే పిచ్చి మొక్కలు పెరిగిపోయి అడవిలా మారిపోయింది. అన్ని రకాల ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అంటే ఒక్క మాటలో చెప్పాలంటే అమరావతిని నిర్వీర్యం అయిపోయింది. మళ్లీ బూడిద నుంచి పైకి లేపాల్సిన బాధ్యత చంద్రబాబుపై పడింది. ఒక్కొక్కటిగా మళ్లీ అమరావతిని ఆయన దారికి తెస్తూ వస్తున్నరు. ముందుగా నిధుల సమస్యను పరిష్కరించుకున్నరు. అమరావతికి అప్పు లేకపోతే నిధులు ఏవైనా ఇప్పటికిప్పుడు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. పదిహేను వేల కోట్లు అందేలా చేస్తామని బడ్జెట్‌లోనే హామీ ఇవ్వడంతో అమరావతికి నిధుల సమస్య దాదాపుగా పరిష్కారం అయింది. ప్రపంచబ్యాంక్‌తో ఒప్పందాలే మిగిలాయి. అడ్వాన్సులు కూడా కేంద్రం మంజూరు చేయనుంది. ఇప్పటికే అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ చివరి దశలో ఉంది. మరో సారి టెండర్లు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించడమే మిగిలి ఉంది. డిజైన్ల కోసం నార్మన్ ఫోస్టర్స్ ను వెనక్కి రప్పిస్తున్నారు. గతంలో అమరావతి అభివృద్ధిలో భాగస్వాములు అయిన వారందర్నీ మళ్లీ సంప్రదిస్తున్నారు. 2014లో అధికారంలకి వచ్చిన తర్వాత టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ద్వారా 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించింది. 2016లో సింగపూర్ ప్రభుత్వ సాయంతో కొన్ని సంస్థలు కన్సార్టియంగా ఏర్పడి అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ ఇచ్చాయి. సీడ్ క్యాపిటల్ అభివృద్ధికి ముందుకొచ్చాయి. అసెండాస్ సింగ్ బ్రిడ్జ్ అండ్ సెంబ్ కార్ప్ కార్పొరేషన్ సంస్థలు కన్సార్షియంగా ఏర్పడి సీఆర్‌డీఏతో 2017లో ఒప్పందం చేసుకున్నాయి. ఆదాయంలో 52 శాతం వాటా సింగపూర్ కన్సార్షియం తీసుకుంటుంది. మిగిలింది సీఆర్‌డీఏకు దక్కుతుంది. స్టార్టప్ ఏరియా అభివృద్ధి ద్వారా 1.15 లక్షల కోట్ల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి దక్కే అవకాశం ఉంటుందని అంచనా వేశారు. ఏటా 8,000 నుంచి 10,000 కోట్ల రూపాయలు పన్నుల రూపేణా ప్రభుత్వానికి చేరతాయని లెక్కలేశారు. కొన్నిపనులు కూడా చేపట్టారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారు. దాంతో అమరావతి ఒప్పందాలకు పూర్తిగ ఎండ్ కార్డ్ పడినట్లయింది. ఇప్పుడు తిరిగి కూటమి ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వ సాయంతో తిరిగి సీడ్ క్యాపిటల్ అభివృద్ధి చేయాలని సీఆర్డీయే సమావేశంలో చర్చించారు. అయితే అప్పట్లో ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన అప్పటి ఈశ్వరన్ ఇప్పుడు అవినీతి ఆరోపణలతో జైలుకు వెళ్లారు. ప్రభుత్వాల్లో నిలకడ లేకపోవడం వల్ల మరోసారి సింగపూర్ అమరావతిక ఒప్పందానికి వస్తుందన్న గ్యారంటీ లేదు. కానీ ఒప్పించాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. సింగపూర్ కన్సార్షియం కూడా వెనక్కి వస్తే అమరావతిని పూర్తి స్థాయిలో పట్టాలెక్కించినట్లే అనుకోవచ్చు.

# హైదరాబాద్‌లో అతిపెద్ద అండర్‌పాస్



**హైదరాబాద్–సూర్యవాస్తవం:**

ప్రపంచ పటంలో హైదరాబాద్‌కు ఉన్న స్థానం ప్రత్యేకం. హైదరాబాద్ కూడా రోజురోజుకూ అదే స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధిస్తోంది. అలాగే.. అదే స్థాయిలో విస్తరిస్తోంది కూడా. పల్లెల నుంచి నిత్యం మహానగరానికి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. సిటీ జనాభా ఏటా అమాంతం పెరుగుతోంది. అయితే.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా జీహెచ్‌ఎంసీ సైతం సదుపాయాలు కల్పిస్తోంది. సరికొత్త పద్ధతులను అవలంబిస్తోంది. ప్రజలకు ఇబ్బందులు రాకుండా వినూత్న ప్రయోగాలకు దిగుతోంది. ఇప్పటికే నగర ప్రజల కోసం మెట్రోను, ఫ్లై ఓవర్లను అందుబాటులోకి తీసుకురాగా.. మరో కొత్త ఆలోచనకు తెరతీసింది. హైదరాబాద్ అంటేనే ట్రాఫిక్ కష్టాలు. ఇక వర్షాకాలం వచ్చిందంటే ఆఫీసు నుంచి ఇంటికి వెళ్లాలంటే పెద్ద టాస్క్. రోజురోజుకూ పెరుగుతున్న జనాభాతోపాటే వాహనాల సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్‌లో చుక్కలు చూస్తునారు. ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే మెట్రోను అందుబాటులోకి తీసుకొచ్చారు. పలు కొత్త ఫ్లై ఓవర్లను సైతం నిర్మించారు. అయినప్పటికీ ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో ట్రాఫిక్ కష్టాలు తొలగలేదు. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి తప్పితే ఏమాత్రం తగ్గలేదు. నగర ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త ఆలోచన చేసింది. ఓఆర్ఆర్ అవతల వైపు అభివృద్ధి పరుగులు పెడుతున్న మహానగరంలో ట్రాఫిక్ బాధలు లేకుండా చేయడానికి రేవంత్ సర్కార్ ఈ దిశగా అద్భుత ఆలోచన చేసింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో అతిపెద్ద అండర్‌పాస్ నిర్మించాలని నిర్ణయించింది. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఏరియాల్లో ఈ అండర్‌పాస్‌లు నిర్మించాలని సంకల్పించింది. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ సమీపంలో నిర్మించనున్నారు. అలాగే.. ఐటీ కారిడార్‌ను, ఇటు సికింద్రాబాద్‌ను కలిపే ఈ ప్రాంతంలో నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

దీంతో ఇక్కడ ఫుల్ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. హైదరాబాద్‌లోనే అతిపెద్ద అండర్‌పాస్‌గా దీనిని నిర్మించనున్నారు. దీని నిర్మాణం వల్ల కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ అనేది లేకుండా ప్రయాణం సాగించవచ్చు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేటు వైపు సుమారు 740 మీటర్ల వరకు అతిపెద్ద అండర్ పాస్ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ అండర్ పాస్ కనుక అందుబాటులోకి వస్తే ఐటీ కారిడార్, ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలకు ప్రయాణం ఈజీ కానుంది. ఇలా కేబీఆర్ చుట్టూ 7 అండర్ పాస్‌లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ.192 కోట్లతో రెండు అండర్ పాస్‌లు, ఓ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రతిపాదించారు. దీని వల్ల యూసుఫ్‌గూడ నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్ పోస్ట్ వైపు మళ్లింపబడుతాయి. అదేవిధంగా జూబ్లీ చెక్ పోస్టు నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్ గూడ, క్యాన్సర్ హాస్పిటల్ వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్ పాస్ ద్వారా వెళ్లొచ్చు.

# ఇందిరమ్మ కమిటీలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం



**హైదరాబాద్–సూర్యవాస్తవం:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలన ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి ఇందిరమ్మ కమిటీలను ఓ అవకాశంగా ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. కాస్త ఆలస్యమైనా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల నాటికి గ్రామాలన్నింటిపై ఇందిరమ్మ కమిటీల ప్రభావం ఉండేలా చూసుకోనున్నారు. అంటే.. ప్రతి ప్రభుత్వ లబ్దిదారుడు కాంగ్రెస్ ను దాటిపోడు. అంతే కాదు ఇతర కాంగ్రెస్ సంప్రదాయ ఓటర్లనూ చేజారిపోకుండా చూసుకోవచ్చు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరవాత ఇందిరమ్మ కమిటీల ప్రస్తావన తెచ్చారు. ప్రభుత్వ ప్రతి పథకం ప్రజలకు ఇందిరమ్మ కమిటీల ద్వారానే చేరుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని పార్టీని ప్రతి ఇంటికి తీసుకెళ్లేలా చేయాలని ఆయన అనుకున్నారు. కారణం ఏమైనా తర్వాత ఆలస్యం జరిగింది. రుమమాఫీని ప్రకటించారు. హడావుడిగా అమలు చేశారు. కానీ ఆ రుణమాఫీని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం సరిగ్గా జరగలేదు. ఇందిరమ్మ కమిటీలు ఉంటే నేరుగా ఇంటింటికి తీసుకెళ్లేవారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పుడు ఆ కమిటీ చేతుల మీదుగానే ఇళ్ల నిర్మాణ పథకానికి లబ్దిదారులను ఎంపిక చేయబోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్ని ఇప్పటికే నిర్వహించాల్సి ఉంది. కానీ కులగణన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆ మేరకు ఇప్పుడు ప్రక్రియను ప్రారంభించారు. నివేదిక వచ్చిన తర్వాత ఇతర చట్టపరమైన పనులు పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించాలంటే మరో నాలుగైదు నెలల సమయం పట్టవచ్చు. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ పాలక మండలులు గడువు మాత్రమే ఇప్పటికి ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు మరో ఏడాది వరకూ ఉంది. అన్నీ ఒకే సారి పెట్టేద్దామని అనుకుంటే.. మరో ఏడాది తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అప్పటికి ఇందిరమ్మ కమిటీ గ్రామాల్లో పట్టు సాధించే అవకాశం ఉంది. నిజానికి ఇందిరమ్మ కమిటీలు వంటి ఏర్పాటు రెండు వైపులా పదునున్న కత్తి లాంటివి. ఎందుకంటే ఎంత ప్లస్ ఉంటుందో అంత మైనస్ ఉంటుంది. ఈ కమిటీల సభ్యులు ప్రజలతో పారదర్శకంగా వ్యవహరించారు. అర్హులైన లబ్దిదారులను మాత్రమే ఎంపిక చేయాలని ఎక్కడైనా పక్షపాతం చూపించినట్లుగా ఆరోపణలు వస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. అందుకే ఇందిరమ్మ కమిటీల సభ్యుల్లో కీలకమైన వ్యక్తుల్ని ఎంపిక చేసుకోవాల్సి ఉంది. ఇప్పుడు సర్పంచ్‌లు లేరు కాబట్టి స్పెషలాఫీసర్లే కమిటీ చైర్మన్ గా ఉంటారు. అయినా పార్టీ నేతల ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. ఈ కమిటీలపై వ్యతిరేక ప్రచారం సహజంగానే జరుగుతుంది. కానీ ప్రజలు నమ్మకంగా ఉండేలా చూసుకోవడం ఆ కమిటీల మీదనే ఆధారపడి ఉంటుంది. అంతా సాఫీగా సాగితే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని ఇందిరమ్మ కమిటీలు మరింత బలోపేతం చేస్తాయని అనుకోవచ్చు.

## మహారాష్ట్రలో హోరా హోరీ తప్పదా




**ముంబై–సూర్య వాస్తవం:**ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. 2019 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పట్లో బీజేపీ, శివసేన కూటమిగా ఎన్నికల్లో పోటీ చేశాయి. శివసేన 56 సీట్లతో రెండో స్థానంలో ఉంది. బీజేపీ–శివసేన కూటమికి వ్యతిరేకంగా కాంగ్రెస్–ఎన్సీపీ కూటమి పోటీ చేశాయి. ఆ సమయంలో ఎన్సీపీ 54 స్థానాలతో మూడో స్థానంలో, కాంగ్రెస్ 44 మంది ఎమ్మెల్యేలతో నాలుగో స్థానంలో నిలిచాయి. అయితే బీజేపీతో కలిసి శివసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఉద్ధవ్ ధాకరే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండేళ్లలో మహారాష్ట్ర రాజకీయ వర్గాల్లో అనేక రాజకీయ భూకంపాలు సంభ వించాయి. మొదట శివసేనలో అంతర్గత తిరుగుబాటు వచ్చింది. 2019లో ఉద్ధవ్ ఠాక్రే భిన్నమైన వైఖరిని అవలంబించి కాంగ్రెస్–ఎన్సీపీతో కలిసి మహా వికాస్ అఘాడీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి అయ్యారు. అయితే రెండున్నరేళ్ల తర్వాత ఏక్ నాథ్ షిండే ఎంవీపీని వీడి 40 మంది శివసేన ఎమ్మెల్యేలతో కలిసి తిరిగి బీజేపీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆ సమయంలో మహాకూటమిలో ఆయనను ముఖ్యమంత్రిగా నియమించారు.ఆ తర్వాత అజిత్ పవార్ కూడా 2023లో మహాకూటమిలో చేరారు. ఏక్ నాథ్ షిండే పార్టీని పూర్తిగా చీల్చి బీజేపీతో కలిసి అధికారంలోకి వచ్చారు. ఈ కారణంగా మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం పడిపోయింది. ఏక్ నాథ్ షిండే ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత అజిత్ పవార్ తిరుగుబాటు తర్వాత ఎన్సీపీలో కూడా చీలిక వచ్చింది. అసలు పార్టీలను చీలిక వర్గాలు దక్కించుకున్నాయి. శివసేన పార్టీ గుర్తు ఇప్పుడు ఏక్ నాథ్ షిండే చేతుల్లో ఉంది. అలాగే ఎన్సీపీ గుర్తు అజిత్ పవార్ వద్ద ఉంది. ఉద్ధవ్ థాకరే, శరద్ పవార్ ఇద్దరూ వేర్వేరుగా పార్టీలను పెట్టుకోవాల్సి వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ వీరు మంచి ఫలితాలు సాధించారు. మహారాష్ట్రలో ఇప్పుడు రెండు కూటముల మధ్య పోరాటం సాగనుంది. బీజేపీ, శివసేన, ఎన్సీపీలు ఓ కూటమిగా.. కాంగ్రెస్, ఎన్సీపీ శరద్ పవర్, శివసేన ఉద్ధవ్ థాకరే పార్టీ మహా వికాస్ ఆఘాడిగా పోటీ చేయబోతున్నాయి. ఈ రెండు కూటముల పోటీ రసవత్తరంగా ఉండనుంది. కాంగ్రెస్ కూటమితో జత కలిసేందుకు మజ్లిస్ కూడా ఆసక్తిగా ఉంది. గత ఎన్నికల్లో మజ్లిస్ మంచి ప్రభావాన్ని చూపించింది.

## నాలుగు ఇళ్లల్లో చోరీ

**బోధన్–సూర్య వాస్తవం:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పళ్ళు ప్రాంతంలో నాలుగు ఇళ్లల్లో చోరీ జరిగింది.. ఇళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు,రెండు ఇళ్లలో ఏమి దొరకలేదు,నీ లో ఇంట్లో 50 వేలు పోయాయని కుటుంబయజమని తెలిపారు. బోధన్ పట్నం ఆఛన్ పల్లి లోని శ్రీనివాస్ నగర్ కాల కాలనిలో ఉంటున్న వడ్ల వ్యాపారి వెంకటేశ్వర రావు 50 లక్షలు తీసుకు వచ్చి ఇంట్లో ఉంచారని అతనికి హైద్రాబాద్ లో పెండ్లి ఉండటంతో నిన్న మధ్యాహ్నం వెళ్లి తిరిగి ఈరోజు ఉదయం 3 గంటల ప్రాంతంలో ఇంటికి రాగ తన ఇంట్లో దొంగలు పడ్డారని తెలుసు కొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్లుస్ టీమ్ వచ్చి గాలింపు చేపట్టారు.

## చెరువులో మహిళా మృతదేహం



**ఖమ్మం –సూర్య వాస్తవం:** ఖమ్మం జిల్లా కల్లూరు మండల కేంద్రంలో ఓ చేపల చెరువులో గుర్తు తెలియని మహిళా మృతదేహం కలకలం రేపింది. కల్లూరు టౌన్ పరిధిలోని పుల్లయ్య కుంట చెరువులో గుర్తుపట్టని విధంగా పూర్తిగా కుళ్లిపోయిన మహిళా మృతదేహం స్థానికులు గుర్తించారు.దీనితో భయాందోళనతో పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువులో వున్న మృతదేహాన్ని వెలికి తీయించారు.ఇటీవల మిస్సింగ్ కేసులు పరిశీలించి గుర్తిస్తామని కల్లూరు ఏసిపి రఘు తెలిపారు.

## దళిత, అగ్ర కులాల ఘర్షణ

**భైంసా– సూర్య వాస్తవం:** భైంసా మండలంలోని సిరాల గ్రామంలో మంగళవారం దళిత, అగ్ర కులాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. భాదితులు తేలిపిన వివరాల ప్రకారం గ్రామంలో దళిత కుటుంబాల మధ్య చిన్న పంచాయతి ఏర్పాటు చేశారు అందులో ఒకరు గ్రామంలోని అగ్ర కులస్తులకు ఫోన చేయగా వారు రావడంతో ఎందుకు మా పంచాయతికి వచ్చారని ఇరువురు గోడవ పడడంతో..... ఆ గోడవ ఒకరినొకరు కోట్టుకోనేవరకు వెళ్ళింది. ఈ గోడవలో దళిత మహిళలకు గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విచారణ చేస్తున్నమని పోలీసులు తెలిపారు.

## సత్తుపల్లిలో అడిషనల్ కలెక్టర్ పర్యటన

**ఖమ్మం –సూర్య వాస్తవం:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ లో అడిషనల్ కలెక్టర్ శ్రీజ పర్యటించారు. పర్యటనలో భాగంగా సత్తుపల్లి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిని అడిషనల్ కలెక్టర్ శ్రీజ తనిఖీ చేశారు.హాస్పిటల్ లోని పలు విభాగాలను సందర్శించి రికార్డ్ లను పరిశీలించారు.రోగులకు మందులు ఇచ్చే ఫార్మసీ, ఒపి, పెసెంట్ డేటా ఎంట్రీ, ప్రసూతి వార్డ్, తదితర విభాగాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు.వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, ఆసుపత్రిలో అందుతున్న సేవలు సౌకర్యాలు, వైద్య సదుపాయాల అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.





## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవి యూత్



**పామిడి-సూర్య వాస్తవం:**అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం ఎంఎల్ ఏ, గుమ్మనూరు జయరాంకు పుట్టినరోజు సందర్భంగా పామిడి అంబేద్కర్ కాలనీకి చెందిన 4 వార్డ్ రవి యువ సైన్యం ఎమ్మెల్యేకి గజమాలతో సత్కరించి, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, రవి యూత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లప్ప శేఖర్ సురేష్ ఆరెంజ్, తేజ, రాజేష్, శరత్ పాల్గొన్నారు.

## పోలీసులకు సి.పి.ఆర్‌పై అవగాహన





**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాలతో... పోలీసులకు సి.పి.ఆర్ పై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, అసోసియేట్ ప్రొఫెషర్ డాక్టర్ భూషణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సౌజన్య మరియు జిల్లా పోలీస్ యూనిట్ ఆసుపత్రి డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ లు పాల్గొని సి.పి.ఆర్ పై అవగాహన కల్పించారు.విధుల్లో ఉన్నప్పుడు పోలీసు సిబ్బందికే కాకుండా ప్రజలకు సైతం ఒక్కోసారి గుండె పోటు వచ్చి గుండె, ఊపిరితిత్తులు పని చేయకుండా ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి సమయాలలో సిపిఆర్ పద్ధతి ద్వారా మళ్లీ ఈ అవయవాలు పని చేసేలా డెమో నిర్వహించారు. గుండెపోటు వచ్చిందని గుర్తించిన వెంటనే సదరు వ్యక్తి ఛాతిపై రెండు చేతులు ఉపయోగించి ప్రాణాలు ఎలా నిలపవచ్చో అవగాహన చేశారు.సి.పి.ఆర్ పట్ల పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించిన వైద్యాధికారులను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.ఈకార్యక్రమంలో ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, ఆర్ ఎస్ ఐ లు రమేష్ నాయక్, మగ్బుల్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## బైరవాని తిప్ప ప్రాజెక్టుకు వరద ఉధృతి



**గుమ్మగట్ట -సూర్య వాస్తవం:**గుమ్మగట్ట మండలంలోని బుధవారం బైరవాని తిప్ప ప్రాజెక్టుకు ఎగువ రాష్ట్రం నుంచి వరద ప్రవాహం ప్రారంభమైనట్లు జల వనరుల శాఖ ఏఈ హరీశ్ తెలిపారు. ప్రాజెక్టు సామర్థ్యం కలిగి 1655 అడుగులు కాగా ప్రస్తుతం 1647.7 అడుగుల వరకు నీరు నిల్వ ఉందన్నారు. 168 క్యూసెక్కుల నీటి ప్రవాహం ప్రాజెక్టులోకి కొనసాగుతోందన్నారు.

## ఘనంగా గుంతకల్లు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### -హాజరైన గుత్తి టిడిపి నాయకులు

**గుత్తి -సూర్య వాస్తవం:** గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి గుమ్మనూరు నారాయణ మరియు అనంతపురం జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ గుమ్మానూరు జయరాంకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆయనకు శాలువా కప్పి పూల హారంతో సత్కరించారు. అనంతరం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిమను ఆయనకు బహికరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధికార ప్రతినిధి, లక్ష్మయ్య యాదవ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు టి నారాయణస్వామి టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మోహన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త వాల్మీకి లక్ష్మీనారాయణ వీరేశ్ మరియు తెలుగుదేశం పార్టీ,నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## నడిమి వంక

# పూడికతీత పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**- నడిమి వంక, మరువ వంకల్లో, డ్రైనేజీలలో పూడికతీత పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**అనంతపురం బ్యూరో-సూర్య వాస్తవం:** భారీ వర్షాల దృష్ట్యా నగరంలోని నడిమి వంక, మరువ వంకల్లో, డ్రైనేజీలలో పూడికతీత పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు.బుధవారం భారీ వర్షాల దృష్ట్యా అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నగరంలోని ఆరవ రోడ్ పరిధిలోని కైలాసం రోడ్ ఉన్న నడిమి వంకలో, సోమనాథ్ నగర్, తపోవనం బైపాస్, యువజన కాలనీ, కొవ్వూరు నగర్ బైపాస్ లో నడిమి వంక, డా.బిఆర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. నడిమి వంక, మరువ వంకల్లో, డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగంగా చేపట్టాలని, ఎక్కడ కూడా నీరు నిలబడకుండా ఉండేలా చూడాలన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధగా పనిచేయాలని, నగరాన్ని శుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్ ని నిషేధించడం, వేస్ట్ సెగ్రిగేషన్, వేస్ట్ డిస్పోజల్ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా చోట్ల ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆరవ రోడ్ పరిధిలోని కైలాసం రోడ్ ఉన్న నడిమి వంకలో తాగునీటి పైప్లైన్ మార్చాలని, విద్యుత్ వైర్లు కిందికి వచ్చాయని, వాటిని తొలగించాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైప్ లైన్ మార్పునకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ వైర్లు కిందకి ఉన్నాయని వాటిని మార్చాలని ఆర్డిఓని ఆదేశించారు. ప్రజలందరూ కాలువలో వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్స్ వేయరాదన్నారు. రాబోవు రోజుల్లో ప్లాస్టిక్ ఎక్కడ వాడకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ హరికుమార్, నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కరరావు, ఈఈలు షాకీర్ హుస్సేన్, రాధాకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మూర్తి, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా గ్యార్మీ వేడుకలు

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని మహబూబ్ సుబహాని దర్గాలో బుధవారం నాడు ఘనంగా గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు సంబంధించిన ప్రార్థనా మందిరాలు ఇక్కడ ఉండటం ముదావహమన్నారు. ఆయా మతాలకు సంబంధించిన ముఖ్యమైన పర్వదినాలు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇక్కడ అన్ని మతాల వారు ఒక్కటేననే భావనతో ఉంటున్నారన్నారు. అందరూ కలిసి మెలసి హోదాలు మరచి నిమగ్నం కావడం, భోజనం చేయడం శుభ పరిణామమన్నారు. పోలీసు కుటుంబాలే కాకుండా నగర ప్రజలు కూడా సహృదయంతో భోజనాలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. పోలీసులకు ప్రజలు మరింత సహకారం అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ మునిరాజ, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవికుమార్, మహబూబ్ బాషా, సి.ఐ లు క్రాంతికుమార్, శ్రీకాంత్, శాంతిలాల్, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇస్మాయిల్, దేవానంద్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, సరోజ, దర్గా కమిటీ సభ్యులు మసూద్ వలీ, షేక్సావలి, నాగరాజు, ఖాదర్ వలీ, అల్లాబకాష్, దౌలా, తదితరులు పాల్గొన్నారు.





## మందు బాబులకు పెద్ద షాక్....?

**- పాత ధరలకే విక్రయిస్తున్నారని ఆవేదన చెందుతున్న మందుబాబులు**

**- రూ.99 మద్యం దొరకలేదని ఆవేదన**

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:**జే బ్రాండ్లతో విసిగి పోయిన మందు బాబులు.మంచి బ్రాండ్లు ఎప్పుడెప్పుడు వస్తాయని అల్లాడిన బాబులకు ఏపీ సర్కార్ షాక్ ఇచ్చింది..అక్టోబర్ 16 నుంచి నూతన మద్యం విధానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో తక్కువ ధరకు నాణ్యమైన మద్యం దొరుకుతుందనే ఆశలతో ఉన్న మందుబాబులకు ఏపీ ప్రభుత్వం మద్యం రేట్లు తగ్గియకుండా షాకిచ్చింది.అసలు వివరాల్లోకి వెళితే..... ఆంధ్రప్రదేశ్ లో నూతన మద్యం షాపుల్లో అమ్మకాలు ప్రారంభం అయ్యాయి. కొత్త బ్రాండ్ లు రావడంతో షాపుల వద్ద మందు బాబులు బారులు తీరారు. అన్ని రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయి.అయితే ధరపై మాత్రం మద్యం బాబులు పెదవి విరుస్తున్నారు. పాత ధరలకే విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే 99/- క్వార్టర్ మద్యం విక్రయించడానికి ఇంకా స్టాక్ రాలేదని షాపు యజమానులు చెప్పడంతో మందుబాబులు అయోమయంలో డీలా పడ్డారు.రెండు మూడు రోజుల్లో 99/- క్వార్టర్ మద్యం విక్రయాలు ప్రారంభమవుతాయని షాపు యజమానులు చెప్తున్నారనీ అది ఎంత వరకు నిజమో అర్థం కావడంలేదని ప్రభుత్వంపై అసహనం తో ఉన్నారు . ఇక పోతే మద్యం షాపుల విషయంలో ప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకుంటుంది. మద్యం షాపులు ఎక్కడ ఏర్పాటు చేయాలి అనే దానిపై మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రభుత్వ అనుమతి పొందిన ఆస్పత్రులకు, దేవాలయాలకు, మసీదులకు, చర్చి సహా పలు మతాల పవిత్ర ప్రదేశాలకు, స్కూల్స్‌కి వంద మీటర్ల దూరం పాటించాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే మద్యం షాపులకు దేవుళ్ళ పేర్లను కూడా నిషేధించారు.




## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పామిడి- సూర్య వాస్తవం:** ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైయస్సార్ ప్రభుత్వంలో తీసేసిన అన్న క్యాంటీన్లను మళ్లీ తెరుస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది అన్నమాట ప్రకారం ఆగస్టు 15వ తారీఖున రాష్ట్రంలో పలు చోట్ల అన్న క్యాంటీన్‌లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం రోజు గుంతకల్లు పట్టణం నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు శ్వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామితో కలిసి గుంతకల్లు పట్టణం నందు అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట శివుడు యాదవ్, గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వంలో ఎంతోమంది పేదల కడుపు కొడుతూ అన్న క్యాంటీన్లను మూసి వేయడం జరిగిందని పేదవారి ఆకలి తీర్చడం కోసం శ్రీనారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని పేదలకు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అందులో భాగంగానే ఈ రోజు గుంతకల్లు పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించామని తెలియజేశారు.



## దేవరపల్లిలో 'పల్లె పండుగ'

**పామిడి రూరల్ -సూర్య వాస్తవం:** పల్లె పండుగ వార్షికోత్సవంలో భాగంగా పామిడి మండలం దేవరపల్లి గ్రామంలో బుధవారం రోజున పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో తేజోష్ణ హాజరయ్యి, రూ.20.లక్షలు దేవర పల్లిలో గ్రామములో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి పనులను ప్రారంభించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధికి నూతన సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.



## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముసలి రెడ్డి

**పామిడి రూరల్-సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యేకి, గుమ్మనూరు జయరాంకు పుట్టినరోజు సందర్భంగా పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి ఎమ్మెల్యేకి గజమాలతో సత్కరించి, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో మరీ మరీ జరుపుకోవాలని, ముసలి రెడ్డి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాకు

# ప్రత్యేక గుర్తింపు స్థానం తీసుకురండి

**- ఏటా 15% గ్రోత్ రేటుతో ప్రణాళికలు రూపొందించండి**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల -సూర్య వాస్తవం :** స్వర్ణాంధ్రఏ2047లో భాగంగా నంద్యాల జిల్లాను రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్న నిర్దిష్ట లక్ష్యంతో అధికారులు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్థూల దేశీయోత్పత్తి, ఆదాయ వృద్ధిరేట్లపై జిల్లా అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రతి ఏడాది 15% గ్రోత్ రేట్ లక్ష్యంతో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని శాఖలు తమ వృద్ధిరేటును ప్రతి ఏటా 15 శాతం పెంచుకుంటూ నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలోనే నంద్యాల జిల్లాకు ఒక ప్రత్యేక గుర్తింపు స్థానం తీసుకొచ్చేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వృద్ధిరేటు సాధించేందుకు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగాలతో పాటు విద్య, వైద్యం, ఇరిగేషన్ తదితర అన్ని రంగాలలో అభివృద్ధి నివేదికలు తయారు చేసే విధానంపై నిపుణులైన మాస్టర్లచే శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణా కారక్రమం అన్ని శాఖలకు సంబంధించి ఆదాయ, వృద్ధిరేట్లను గణించి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రభుత్వానికి చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. తద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి రేటును పెంచుకుంటూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలన్నారు. గ్రామాలకు సురక్షిత మంచి నీటిని సరఫరా చేస్తే ప్రజలు ఆరోగ్యవంతులై తద్వారా జిడిపి పెరుగుదల, తద్వారా ప్రభుత్వాస్పత్రుల్లో రోగుల సంఖ్య తగ్గితే జిడిపి పెరుగుతుందని కలెక్టర్ ఉదహరించారు. అంతకుముందు స్థూల దేశీయోత్పత్తి, ఆదాయ వృద్ధిరేట్లపై నంద్యాల మోడల్ స్కూల్ లెక్చరర్ మల్లికార్జునప్ప, బేతెంచెర్ల మోడల్ స్కూల్ లెక్చరర్ మరియాదాసులు స్పష్టమైన రీతిలో జిల్లాధికారులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా ఉన్నతస్థాయి,అధికారులు పాల్గొన్నారు.




# ట్రాన్స్‌జెండర్ సమస్యలను పరిష్కరిస్తాం

**- ట్రాన్స్ జెండర్‌కు సమాన అవకాశాలు కల్పిస్తాం**

**- కలెక్టర్ భరోసా**




**నంద్యాల -సూర్య వాస్తవం:** సమాజంలో పురుషులు, స్త్రీలతో పాటు ట్రాన్స్ జెండర్లకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాలులో ట్రాన్స్ జెండర్ ల అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ట్రాన్స్జెండర్లు మెరుగైన జీవితాన్ని అవలంబించేందుకు పురుషులు, స్త్రీలతో సమాన అవకాశాలు కల్పిస్తూ ఉపాధి మార్గాలు చూపిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 240 మంది పెన్షన్ పొందుతున్నట్లు, వైద్య శాఖ నివేదికల్లో 690 మంది ఉన్నట్లు, ఎన్జీవో సంస్థలు వెయ్యి మంది ఉన్నట్లు రకరకాల గణాంకాలు చెప్తున్నారని, నిజమైన ట్రాన్స్జెండర్ల జాబితాను సమర్పించాలని సంబంధిత ఎన్జీవో సంస్థలను కలెక్టర్ సూచించారు. ట్రాన్స్ జెండర్లు ఏ ఏరియాలో ఉన్నారు, ఎంతమందికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డులు ఉన్నాయి, ప్రస్తుతం వారు చేస్తున్న పనులు, వారితోపాటు జీవిస్తున్న వ్యక్తులు తదితర వివరాలను వారం రోజుల్లో ఇవ్వాలని సంబంధిత అధికారులు, ఎన్జీవో సంస్థలను కలెక్టర్ ఆదేశించారు. భారత ప్రభుత్వం జారీచేసిన ట్రాన్స్ జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ చట్టాన్ని 2019లో జారీ చేసిన చట్టం మేరకు భిక్షాటన, అసభ్య ప్రవర్తన, వ్యభిచారం మూడు అంశాలను పరిగణలోనికి తీసుకొని ప్రభుత్వం తరఫున లబ్ధి చేకూర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో ట్రాన్స్ జెండర్లను వేరు చేసి మనోభావాలు దెబ్బతీయడం ఉద్దేశం కాదని మీ అభ్యున్నతికి వికలాంగుల శాఖ పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. గతంలో తాను పనిచేసిన జిల్లాలలో ట్రాన్స్ జెండర్ ల సమస్యలు తన దృష్టికి వస్తే సంబంధిత అధికారులతో వాళ్లు నివసిస్తున్న కాలనీలకు వెళ్లి లబ్ధి చేకూర్చామన్నారు. ఇదే తరహాలో జీఓలోని నిబంధనల మేరకు ట్రాన్స్ జెండర్లకు మెరుగైన జీవితాన్ని అవలంబించేందుకు ప్రభుత్వం తరఫున భరోసా కల్పిస్తామన్నారు. జిల్లాలో 42 మంది హెచ్ఐవి పేషెంట్లు ఉన్నారని ట్రాన్స్ జెండర్లు కూడా తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అందరికీ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఓటర్ కార్డులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పెన్షన్ పొందుతున్న 240 మంది ట్రాన్స్ ట్రాంజెండర్లను 24 స్వయం సంఘాలుగా 15 రోజులలో ఏర్పాటు చేసి విధివిధానాలపై అవగాహన కల్పించాలని డిఆర్డిఏ పిడి, మెప్మా పీడీలను కలెక్టర్ ఆదేశించారు. ఆసక్తి గల వృత్తులపై నైపుణ్యాన్ని ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యాలు కూడా కల్పిస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లాలో నూతనంగా మెడికల్ కళాశాల వచ్చిందని, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అప్గ్రేడ్ అయిన నేపథ్యంలో మెడికల్ బోర్డు ఏర్పాటుకు మూడు రోజుల్లో ఫైల్ ను సర్కులేట్ చేయాలని డిఎంఅండ్హెచ్ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ప్రత్యేక ఓపి బ్లాక్ ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో హౌసింగ్ స్కీం కింద కేటాయించిన 70 మంది ఐడి వివరాలను తీసుకొని విచారిస్తామన్నారు. అలాగే నూతన పాలసీ ప్రకారం జిల్లాలోని ట్రాన్స్ జెండర్ ల అందరికీ గృహాలు కేటాయిస్తామన్నారు. ఒక్కో ఒక్కో ఇంటి నిర్మాణానికి మూడున్నర నుండి నాలుగు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం భరిస్తుందన్నారు. ట్రాన్స్ జెండర్ లందరూ ఐక్యమత్యంగా ఉండి మీ హక్కులను మీరు సాధించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మూడు నెలలకు ఓసారి సమావేశం నిర్వహించి ట్రాన్స్ జెండర్ల సమస్యలకు పరిష్కారం చూపిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రైస్ ఫాతిమా, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, అడిషనల్ డిఎంహెచ్వో శారదాబాయి, సివిల్ సప్లైస్ అధికారి వెంకట్రాముడు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సబిహా పర్వీన్, ఎంప్లాయిమెంట్ అధికారి సోమ శివారెడ్డి, హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైద్య రంగ పురోగతిలో

# అనస్థీషియా వైద్యులు కీలకం

**- ప్రపంచ అనస్థీషియా దినోత్సవం సందర్భంగా ప్రజా అవగాహన కరపత్రాల విడుదల**

**నంద్యాల -సూర్య వాస్తవం :** ప్రపంచ అనస్థీషియా దినోత్సవం సందర్భంగా భారత జాతీయ అనస్థీషియా వైద్యుల సంఘం నంద్యాల నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక అనస్థీషియా వైద్యుల సంఘం కార్యాలయంలో శస్త్ర చికిత్సలలో, అత్యవసర చికిత్స వార్డులలో అనస్థీషియా వైద్యుల పాత్ర గురించి అవగాహన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జాతీయ అనస్థీషియా వైద్యుల సంఘం నంద్యాల శాఖ అధ్యక్షులు మరియు ఐఎమ్ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అనస్థీషియా వైద్యుల సంఘం రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, నంద్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ నాగరాజా రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ శేష ఫణి, కోశాధికారి డాక్టర్ మహబూబ్ బాషా, సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగరాజు పాల్గొని ప్రసంగించారు. 1846లో అక్టోబర్ 16వ తేదీన అమెరికాలోని మాసాచుసెట్స్ నగరంలో మార్టన్ మహాశయుడు ఈథర్ ఉపయోగించి దంత శస్త్ర చికిత్సను నొప్పి తెలియకుండ చేసిన రోజును ప్రపంచ ఆనస్తీషియా దినోత్సవం గా నిర్వహిస్తున్నారని తెలిపారు. అనస్థీషియా రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు శస్త్ర చికిత్స ల పరిధిని విస్తృతం కావడానికి, వినూత్న శస్త్ర చికిత్సల ప్రక్రియలకు నాంది పలికింది అన్నారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు మెదడు, గుండె, లివర్, కిడ్నీలకు చేయడానికీ అనస్థీషియా రంగంలో వచ్చిన నూతన పరికరాలు,రోగి స్థితి గతులను నిరంతరం గమనించే పరికరాలు ఎంతో ఉపయోగకరంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అనస్థీషియా వైద్యులు మల్లీశ్వరి,మాధవి, రేచెల్, ప్రియదర్శిని, నియాజ్ పాల్గొన్నారు.






# అకాల వర్షం - అపార నష్టం

**- కూలిన ఇల్లు - నేలరాలిన మహావృక్షం**

**- నీట మునిగిన పంట పొలాలు**



**నంద్యాల - సూర్య వాస్తవం:** చాగలమర్రి మండల వ్యాప్తంగా బుధవారం తెల్లవారుఝాము నుండి భారీ వర్షం కురుస్తూంది. దీంతో మండల వ్యాప్తంగా వందలాంది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. మండలంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, కంది, పత్తి, పూలతోటలు నీట మునిగాయి. దీంతో రైతులు అతులాకుత మయ్యారు. మండలం లోని తోడేండ్లపల్లె గ్రామంలో శ్రీరాములుకు చెందిన మట్టి మిద్దె ఒక్కసారిగా కూలింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ సంఘటనలో ఇంటిలోని గృహోపకరణాలు ద్వంసం అయ్యాయి. అలాగే గొడెగనూరు, తదితర గ్రామాల్లో కూడా మట్టి మిద్దెలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గొడెగనూరు లో రహదారి పై మహావృక్షం నేలకొరిగి రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ వర్షాలతో మండలం లోని వాగులు,వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.

## గ్రామాల అభివృద్ధికే 'పల్లె పండుగ'



**చాగలమర్రి-సూర్య వాస్తవం :** గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మంజులవాణి అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలపాడు, తోడేండ్లపల్లె, చక్రవర్తులపల్లె గ్రామాల్లో రూ 58 లక్షల ఉపాధి నిధులతో చేపట్టనున్న సిమెంటు రోడ్లు,డ్రైనేజ్ నిర్మాణపనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయితీ కారదర్సులు వెంకటేశ్వర్లు, ప్రదీప్ ,టిడిపి నాయకులు ఇండ్ల లక్ష్మిరెడ్డి,రమణారెడ్డి,నరసింహారెడ్డి,హుసేన్ రెడ్డి,సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,వెంకటరమణ, శేషారెడ్డి,అంకాల్‌రెడ్డి,సచివాలయాల సిబ్బంది,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి



**చాగలమర్రి -సూర్య వాస్తవం:** వాతా వరణ శాఖల హెచ్చరికలతో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ మంజులవాణి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కలుగోట్లపల్లె గ్రామ సమీపంలోని వక్కిలేరు, భవనాసి వాగులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలు పడుతుండంతో వాగులు,వంకలు ఉధృత్తంగా ప్రవహిస్తున్నాయని కాబట్టి ఎవరు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లొద్దన్నారు. అలాగే పాత మట్టి మిద్దెలలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ విషయమై గ్రామాలలో దండోరా వేయించాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమం లో పంచాయితీ కారదర్సులు వెంకటేశ్వర్లు,ఫైరోజ్ లు పాల్గొన్నారు.

# అధికారులకు వీడ్కోలు

**- జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల - సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రమోషన్ పై ఏ ఓగా అనంతపురం జిల్లా 14 బెటాలియన్‌కు బదిలీపై వెళ్తున్న నిజాముద్దీన్, ఆర్గా ఆర్ ఐగా ప్రమోషన్పై ఆక్టోపస్ కు వెళ్తున్న బి.రామ్మోహన్ బదిలీ పై వెళ్తున్న వీరన్న లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిజాముద్దీన్ నంద్యాల జిల్లా నందు సుమారు ఒక సంవత్సరం పది నెలలు పాటు జిల్లా పోలీస్ శాఖకు సేవలందించి తన సొంత జిల్లాకు బదిలీపై వెళ్లడం సంతోషంగా ఉందని, నంద్యాల జిల్లా డి పిఓ కార్యాలయం నందు ఏ ఏ ఒగా పోలీస్ శాఖకు విశిష్టమైన సేవలు అందించడం జరిగిందని మిగిలిన ఉద్యోగ జీవితంలో దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి సుఖ సంతోషాలతో జీవించాలని మరియు ప్రమోషన్ పై రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా ఆక్టోపస్ కు బదిలీపై వెళ్తున్న రామ్మోహన్ ,బదిలీపై వెళ్తున్న వీరన్న వారి ఉద్యోగ జీవితంలో ప్రజలకు మంచి సేవలు అందించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగ జీవితంలో మరింత ముందుకు సాగాలని దేవుని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ సమావేశం నందు బదిలీపై వెళ్తున్న నిజాముద్దీన్ ,రామ్మోహన్, వీరన్న లను జిల్లా ఎస్పీ శాలువా పూలమాలతో సత్కరించడం జరిగింది. అనంతరం పోలీసు అధికారులు కార్యాలయ సిబ్బంది పూలమాలలు,షాలువాలతో సత్కరించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి తో పాటుగా ఆర్మడు రిజర్వు డిఎస్పి శ్రీనివాసులు,మంజునాథ్, ఖాదర్ వలీ, కవిత, సురేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## యాదమరి ఎంపీపీ సురేష్ బాబు అరెస్ట్

### -ట్రాన్స్‌ఫార్మర్ల గోడౌన్ దహనం కేసులో ఎంపీపీకి రిమాండ్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం సి.విజయానంద రెడ్డి చిత్తూరు నగరంలో గిరింపేటలో ప్రచారం చేస్తుండగా గుర్తు తెలియని కొందరు టపాకాయలు పేల్చడంతో ప్రమాదవశాత్తు నిప్పురవ్వలు ఎగిరి ట్రాన్స్ పార్మర్లు నిల్వ ఉన్న గోడౌన్లో పడి ట్రాన్స్ విద్యుత్ ఉపకరణాలు, ట్రాన్స్ ఫార్మర్లు దహణమయ్యాయి. ఈ సంఘటనలో విద్యుత్ శాఖకు సుమారు రూ. 2 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. ఘటనపై విద్యుత్ శాఖ డి ఈ ఫిర్యాదుతో చిత్తూరు టూ టౌన్ సిఐ నెట్టికంట్టయ్య కేసు నమోదు చేసి మంగళవారం రాత్రి ఎంపీపీ సురేష్ బాబు ను అదుపులోకి తీసుకుని, రిమాండ్ కు తరలించారు..

## ప్రభుత్వ ఆస్పత్రిలో శానిటేషన్ సిబ్బందిని నియమించాలి

### - ఏఐటీయూసీ డిమాండ్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ పీ మెడికల్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ శాఖ సమావేశం దాసరి చంద్ర అధ్యక్షతన జరిగింది సమావేశానికి విచ్చేసిన ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఇన్ పేషెంట్లు కోసం ఏర్పాటు చేసిన పేషెంట్లకు తగ్గ శానిటేషన్ సిబ్బంది లేకపోవడంతో పని భారం ఎక్కువ అయి ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ పేషంట్ల బెడ్లుకు తగ్గ శానిటేషన్ సిబ్బందిన్ని నియమించాలని ప్రభుత్వ నిబంధనలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం దురదృష్టకరమన్నారు సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల పని ఒత్తిడి పెరిగి ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లకు తగ్గ శానిటేషన్ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే .రమాదేవి, ఏ పీ మెడికల్ ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ చిత్తూరు బ్రాంచ్ అధ్యక్షులు ఎన్ .మణికంఠ, జి.శంకర్ కే.రాజా రాం, మైథిలి, రాధ, చామండి, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### - మండలంలో పలుచోట్ల ఎమ్మెల్యే మురళీమోహన్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాలు



**బంగారుపాళ్యం- సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజవర్గం,బంగారుపాలెం మండలం,తుంబ కుప్పం, సదకుప్పం, నలగాంపల్లి, కొత్త వెంకటాపురం గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ బుధవారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వ హించారు.సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద సుమారు 52 లక్షల రూపాయలతో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ శంకుస్థాపన భూమి పూజ నిర్వహించారు.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు, కార్యదర్శి జనార్ధన్, బీసీ నాయకులు కోదండ యాదవ్, తుంబకుప్పం స్థానిక సర్పంచి లీలావతమ్మ, ఎంపీటీసీ ఉష,టిడిపి నాయకులు రమేష్, గిరిబాబు, హరి, బాబుజి, మాజీ రైతు అధ్యక్షులు సిద్దయ్య నాయుడు,సదకుప్పం హేమచంద్ర నాయుడు,కుమారస్వామి నాయుడు,జ్యోతి, నలగంపల్లి ఎన్ పీ రాధాకృష్ణ, ఎన్ పీ ధరణి,సర్పంచి స్వామి దాస్,ఎంపిటిసి సుజాత గిరి, బిసి నాయకులు,బుస్సా నాగరాజుగౌడ్,కొత్త వెంకటాపురం మోహన్ నాయుడు,తిరువల్ నాయుడు, గోపాల్ నాయుడు సుధాకర్,నాయుడు, గ్రామస్తులు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాయినూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ

**కుప్పం - సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా కుప్పం మండలం నాయనూరు గ్రామంలో బుధవారం టిడిపి జెండాను ఆవిష్కరించారు. పల్లెపండుగా కార్యక్రమంలో భాగంగా నాయనూరు గ్రామానికి విచ్చేసిన కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ ఆ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయునూరు గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సచివాలయం వద్దగల నూతన త్రాగునీటి బోర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మండల అధికారులు, కుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వర్షాలతో నగర ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు

### - కమిషనర్ నరసింహ ప్రసాద్



**చిత్తూరు-సూర్య వాస్తవం:**వర్షాల నేపథ్యంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న మోస్తారు వర్షాలు.. మరో రెండు రోజులు పాటు వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో నగరంలో పరిస్థితిని కమిషనర్ ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తున్నారు. మంగళవారం రాత్రి,, బుధవారం ఉదయం కమిషనర్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు, నీవా నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించి నీటి ప్రవాహాలను పరిశీలించారు. మేజర్ కాలువల్లో నీటి ప్రవాహ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇదే సమయంలో నివా నదిలో, పెద్ద కాలువల్లో నీటి ప్రవాహాలకు ఇబ్బందులు లేకుండా జేసీబీ లతో పూడిక, వ్యర్థాలు తొలగిస్తున్నారు. వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరుకు వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల పైనా సమీక్షించారు. వర్షాలు మరో రెండు రోజులు కొనసాగుతుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక పరిధిలోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాథం, నరసింహ, ఏఈలు లోకేష్, రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.



## నీవా నది చుట్టూ ప్రహరీ నిర్మించాలి

### -ప్రజలకు రక్షణ కల్పించాలి
### - నిరసనలో సీపీఎం
### - జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** చిత్తూరు నడిబొడ్డున ఉన్న నివానది చుట్టు వేలాది మంది ప్రజల నివసిస్తున్నారని గతంలో వరదల కారణంగా వేలాది మంది నష్టపోయినరని భవిష్యత్తులో అలాంటి పరిస్థితి లేకుండా ప్రహరీ గోడ నిర్మించి ప్రజలకు రక్షణ కల్పించాలని బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నీవా నది వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, జిల్లా నాయకులు కే సురేంద్రన్ మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వం సమస్య వచ్చినప్పుడే కాకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నివానది చుట్టు ప్రహరీ గోడ ఏర్పాటు చేసి ప్రజలకు రక్షణ కల్పించే విధంగా శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తుఫాను వలన ఎప్పుడు వరద వస్తుందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అదేవిధంగా దుర్వాసనతో రకరకాలు వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. బయట ప్రాంతాల్లో వర్షాలు భారీగా పడితే నీవా నది తీవ్రస్థాయిలో ప్రవహిస్తుందని అప్పుడు ప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. కార్పొరేషన్ అధికారులు తూతూ మంత్రంగా బ్రిడ్జ్ దగ్గర మాత్రమే క్లీన్ చేశారని అలా కాకుండా కాలువ మొత్తం పూడికతీత తీయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కేంద్రంలోని చిత్తూరు నగరంలో ఎలాంటి నష్టపరిహారం జరగకుండా కలెక్టర్ ఇతర అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీవానది పరివాహ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సహకారంతో పేదరిక నిర్మూలనకు కృషి

### - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం -సూర్య వాస్తవం :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేనుసారం శాంతిపురం మండల పరిధిలోని 23 పంచాయితీలలో బుధవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. మండల పరిధిలోని సొన్నేగాని పల్లిలో ఈ కార్యక్రమానికి తెదేపా శ్రేణులు శ్రీకారం చుట్టారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, శాంతిపురం మండల అధ్యక్షులు భాష్యం విశ్వనాథ నాయుడు, మండల అభివృద్ధి అధికారి కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్రంలో పేదరికం లేని సమాజం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా కుప్పం నియోజకవర్గంలోని పాడి రైతులకు గోకులం షెడ్లు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరమని మాజీ ఎమ్మెల్సీగౌని వారి శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 10 కోట్లు కేటాయిస్తే మన కుప్పం నియోజకవర్గానికి 30 కోట్లు కేటాయించారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తారని పాడి రైతులకు సబ్సిడీతో పాడి ఆవులను అందించే కార్యక్రమం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బి. విశ్వనాథ్ నాయుడు తెలిపారు .ఈ కార్యక్రమంలో శాంతిపురం మండల మాజీ అధ్యక్షులు జని, మాజీ ఏఎంసీ సభ్యుడు నాగరాజు, మండల కార్యదర్శి నాగరాజు, మహిళా నేతలు సుగుణమ్మ,అనసూయ, శ్యామల స్థానిక నేతలు పాల్గొన్నారు.



## పేదరికం లేని సమాజమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం - సూర్య వాస్తవం:** రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గరిగచీనేపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గోకులం షెడ్ ను ఎమ్మెల్సీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా కుప్పం నియోజకవర్గం లోని పాడి రైతులకు గోకులం షెడ్లను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు సంస్థ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, కుప్పం మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, గరిగచీనేపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు,ఇతర నేతలు పాల్గొన్నారు.



## నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు

### - జిల్లా కలెక్టర్



**చిత్తూరు-సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఈనెల 17వ తేదీ గురువారం చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు, సంబంధిత యాజమాన్యాలు ఈ ఉత్తర్వులను విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తిరుమల డెయిరీలో ఘనంగా దసరా ఉత్సవం



**శాంతిపురం -సూర్య వాస్తవం:** శాంతిపురం మండల పరిధిలోని కనుమల దొడ్డిలో ఉన్న తిరుమల మిల్క్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పాలసీతలీకరణ కేంద్రంలో మంగళవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల డెయిరీని మామిడి తోరణాలతో, అలంకరించి దుర్గ అమ్మవారికి దీప,ధూప ,నైవేద్యంతో విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం యంత్రాలకు పూజా కార్యక్రమాలు చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డెయిరీ ఏఎమ్ కె.వి రాజన్న పాల్గొని దసరా పండుగ సందర్భంగా తమకు పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డెయిరీ సిబ్బందికి పాడి రైతులకు మిఠాయిలను పంచిపెట్టారు.

# సరికొత్త ముక్కోణ ప్రేమకథ



విశ్వక్ సేన్ నటిస్తున్న మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ నెల 20న ట్రైలర్ లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై క్యూరియా సిటీని క్రియేట్ చేసింది. జేక్స్ బిజోరు కంపోజ్ చేసిన మొదటి రెండు పాటలకు కూడా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ముక్కోణ ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. నవంబర్ 22న ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా రిలీజ్ కానుంది. నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘు రామ్ తదితరులు నటిస్తున్న దీనికి డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: సత్యం రాజేష్, విద్యాసాగర్ జె.

# 15 ఎకరాల్లో భారీ సెట్



హీరో శర్వానంద్ ఇటీవలే తన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'శర్వా38'ని అనౌన్స్ చేశారు. సంపత్ నంది దర్శకత్వంలో ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ ప్రొడక్షన్ నెం. 15గా నిర్మించనున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. 1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పల్సేటింగ్ పీరియడ్ యాక్షన్ డ్రామాతో ఈ సినిమాని రూపొందిస్తున్నారు. బుధవారం చిత్ర బృందం భూమి పూజతో సెట్ వర్క్‌ను ప్రారం భించింది. ఉత్తర తెలంగాణ స్వరూపాన్ని, ఆ ప్రపంచాన్ని, కల్చర్‌ని రీక్రియేట్ చేసే మ్యాసీవ్ సెట్‌ని హైదరాబాద్ సమీపంలోని 15 ఎకరాల విస్తీర్ణంలో హై బడ్జెట్‌తో ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించారు. ఈ సెట్‌లో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. అలాగే మునుపెన్నడూ చూడని పాత్రలో శర్వానంద్ కనిపించ నున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. శర్వానంద్, సంపత్‌నంది వంటి డిఫరెంట్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై అందరిలోనూ భారీ అంచనాలు ఉన్నాయి. పైగా ఇది 1960 బ్యాక్‌డ్రాప్ కావడంతో మరింత ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీపడకుండా నిర్మాత కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఓ సరికొత్త నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ మంచి అనుభూతిని అందిస్తుందనే నమ్మకాన్ని చిత్ర బృందం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి డీవోపీ: సౌందర్ రాజన్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె.

# ఈసారి అఖండ తాండవమే..

బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ 'సింహ, లెజెండ్, అఖండ' సినిమాలతో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్ అందుకున్నారు. తాజాగా ఈ కాంబో 4వసారి కలిసి పని చేయనున్నారు. వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ' బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. దీనికి సీక్వెల్‌గా 'అఖండ 2'ని తెరకెక్కించబోతున్నారు. ఎం. తేజస్విని నందమూరి సమర్పకురాలిగా 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట పాన్ ఇండియా మూవీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా పలువురు అతిథుల సమక్షంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ముహూర్తం షాట్‌కు తేజస్విని కెమెరా స్విచాన్ చేయగా, బ్రాహ్మణి క్లాప్ కొట్టారు. ముహూర్తం షాట్‌కు బాలకృష్ణ పవర్‌ఫుల్ డైలాగ్ చెప్పారు. 'అఖండ'లో హీరోయిన్‌గా నటించిన ప్రగ్యా జైస్వాల్ ఈ సీక్వెల్‌లో పార్ట్ అయ్యారు. కథలో ఆధ్యాత్మిక అంశాలను తెలిపే 'అఖండ 2' టైటిల్ థీమ్‌ను నందమూరి రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, డీవోపీ: సి రాంప్రసాద్, సంతోష్ డి డెటాకే, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు.

# ఆ ఇద్దరు ఏం చేశారు?



అర్జున్, జె.డి చక్రవర్తి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఇద్దరు'. డి.ఎస్.రెడ్డి సమర్పణలో ఎఫ్ ఎస్ ఎంటర్టైన్మెంట్స్ పై ఎస్ ఎస్ సమీర్ దర్శకత్వంలో మహమ్మద్ ఫర్హీన్ ఫాతిమ నిర్మించారు. ఈ సినిమా ఈనెల 18న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత డి ఎస్ రెడ్డి మాట్లాడుతూ, 'ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా మంచి క్వాలిటీతో తీసిన సినిమా ఇది. ప్రేక్షకులందరూ ఈ సినిమా చూసి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు. 'నాకు ఈ అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ సమీర్‌కి కృతజ్ఞతలు. అర్జున్, చక్రవర్తి నాకు చాలా సపోర్ట్ చేశారు. ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. అది మీ అందరికీ బాగా నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని హీరోయిన్ సోని చరిష్ట చెప్పారు. నిర్మాత, దర్శకుడు సమీర్ మాట్లాడుతూ, 'మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రసన్న కుమార్, రామకృష్ణ గౌడ్, జేవిఆర్, రవి, డిఎస్ రెడ్డికి కృతజ్ఞతలు. ఈ సినిమాని మంచి మంచి లొకేషన్స్‌లో, హై క్వాలిటీలో చేశాం. అర్జున్, చక్రవర్తి పోటీ పడి మరీ నటించారు. హీరోయిన్స్‌గా రాధిక కుమారస్వామి, సోనీ చాలా బాగా నటించారు. కళాతపస్వి కె. విశ్వనాథ్‌కి ఇది చివరి సినిమా. అమీర్ ఖాన్ తమ్ముడు ఫైజల్ ఖాన్ కూడా నటించారు' అని తెలిపారు.



# జైస్వాల్‌కు 4వ ర్యాంక్



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో జైస్వాల్ 4వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటర్ల విభాగంలో కోహ్లి, రిషబ్ పంత్ టాప్-10లో చోటు దక్కించుకున్నారు. జైస్వాల్ 792రేటింగ్ పాయింట్లతో 4వ స్థానంలో నిలువగా.. ఇంగ్లండ్ కెప్టెన్ హారీ బ్రూక్ 829 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్‌ను అధిగమించి మూ డో స్థానానికి ఎగబాకాడు. కోహ్లి(724పాయింట్లు) 7వ స్థానంలో నిలువగా.. టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్(718) 9వ స్థానంలో ఉన్నాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్ల హవా కొనసాగింది. ఆ జట్టు స్టార్ ఆటగాళ్లు జో రూట్, హ్యారీ బ్రూక్ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్-3లో నిలిచారు. పాకిస్తాన్‌తో ముగిసిన తొలి టెస్ట్‌లో హ్యారీ బ్రూక్ ట్రిపుల్ సెంచరీ, జో రూట్ డబుల్ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనలతో రూట్ కెరీర్ అత్యుత్తమ రేటింగ్ పాయింట్లు (932) సాధించి టాప్ ర్యాంక్‌ను సుస్థిరం చేసుకున్నాడు. బ్రూక్ ఏకంగా 11 స్థానాలు ఎగబాకి కేన్ విలియమ్సన్‌తో సహా రెండో స్థానాన్ని ఆక్రమించాడు. రూట్, బ్రూక్ దెబ్బకు భారత ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి చెరో స్థానం కోల్పోయి నాలుగు, ఏడు స్థానాల్లో ఉన్నారు. ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీలు చేసిన పాక్ ఆటగాళ్లు అఘా సల్మాన్, షాన్ మసూద్ 11, 12 స్థానాలు మెరుగపర్చుకుని 22, 51వ స్థానాలకు ఎగబాకారు. టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఈ విభాగం టాప్-10లో చెప్పుకోదగ్గ మార్పులేమీ జరగలేదు. బుమ్రా, అశ్విన్ టాప్-2లో కొనసాగుతుండగా.. రవీంద్ర జడేజా ఆరు, కుల్దీప్ 16 స్థానాల్లో ఉన్నారు. పాక్‌తో టెస్ట్ మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన కనబర్చిన జాక్ లీచ్ తొమ్మిది స్థానాలు మెరుగుపర్చుకుని 28వ స్థానానికి ఎగబాకాడు. టెస్ట్ ఆల్‌రౌండర్ల విభాగంలో జడేజా, అశ్విన్ టాప్-2లో కొనసాగుతుండగా.. జో రూట్ ఓ స్థానం మెరుగుపర్చుకుని మూడో స్థానానికి చేరాడు.

# త్రీసా-గాయత్రి జోడీ ఓటమి

**త్రీసా-గాయత్రి జోడీ ఓటమి - డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ**



**ఒడెన్సె(డెన్మార్క్) :** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750లో భారత షట్లర్ల ఓటముల పరంపర కొనసాగుతోంది. తొలిరోజు లక్ష్యసేన్, మాల్విక, ఆకర్షీ కశ్యప్, పాండా సిస్టర్స్ నిష్క్రమించగా.. రెండోరోజు కరుణాకరన్, త్రీసా జోలీ-గాయత్రీ జంట పరాజయాన్ని చవిచూశాడు. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో గాయత్రి గోపీచంద్-త్రీసా జోలీ జంట 21-19, 17-21, 15-21తో మలేషియా జంట చేతిలో పోరాడి ఓడారు. ఇక పురుషుల సింగిల్స్‌లో కరుణాకరన్ 15-21, 21-17, 20-22తేడాతో చైనీస్ తైపీకి చెందిన ఎల్.వై. సూ చేతిలో ఓటమిపాలయ్యాడు.

# కోహ్లికి 12వ ర్యాంక్

## కోహ్లికి 12వ ర్యాంక్-ఐసిసి ఆల్‌టైమ్ టెస్ట్ ర్యాంకింగ్స్



**దుబాయ్ :** ఐసిసి ఆల్‌టైమ్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లి చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లి 937 పాయింట్లతో 12వ స్థానంతో ఈ క్లబ్‌లో కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో నిలిచిన ఏకైక భారత బ్యాటర్ విరాట్ మాత్రమే. ఇక జో రూట్ 932 పాయింట్లతో ఆల్ టైమ్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 17వ స్థానాన్ని చేరుకున్నాడు. పాక్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో జో రూట్ తొలి డబుల్ సెంచరీని బాదాడు. పాక్‌పై 262 పరుగులు సాధించి తన ర్యాంకును మెరుగు పరుచుకున్నాడు. ఇంతకు ముందు ఆల్‌టైమ్ టెస్టింగ్ ర్యాకింగ్స్‌లో ఆస్ట్రేలియా లెజెండరీ ఆటగాడు డాన్ బ్రాడ్‌మ్యాన్ 961 పాయింట్ల తో టాప్-1లో ఉన్నాడు. ఆ తర్వాత స్టీవ్ స్మిత్, లెన్ హాటన్, రికీ పాంటింగ్, జాక్ హబ్స్, పీటర్ మే చోటు దక్కించుకున్నారు. ఇక వారి సరసన జో రూట్ స్థానం సంపాదించాడు.

## ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌ని కలిసిన మన్నే సుబ్బారెడ్డి



**డోన్, సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా కు ఇంఛార్జ్ మంత్రిగా నియమితులైన పయ్యావుల కేశవ్ కి శుభాకాంక్షలు తెలిపిన, ఏపిఎస్ఎస్ డిసి ఎల్ చైర్మెన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి. బుధవారం రోజు విజయవాడలో మన,రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని, వారి కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు ప్రభుత్వం నుండి రావలసిన నిధులు విడుదల చేయాలని వారిని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌ని నంద్యాల జిల్లాకు ఇంఛార్జ్ మంత్రిగా నియమించిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

## పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు



**డోన్, సూర్య వాస్తవం:** పల్లె పండుగ పంచాయతీ వార్శికోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు నంద్యాల జిల్లా డోన్ మండలం తిరునాంపల్లి గ్రామంలో నూతన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన గౌరవనీయులు డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, ఎమ్మార్వో నాగమణి, ఎండిఓ, యుఓ ఆర్ డి, పంచాయతీ సిబ్బంది, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ లక్క సాగరం లక్ష్మిరెడ్డి, శేషారెడ్డి,ఓం ప్రకాష్ మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

## భారీ వర్షాలు నేపథ్యంలో విద్యుత్ శాఖ హెచ్చరిక



**డోన్, సూర్య వాస్తవం:** డోన్ మండల పరిసర ప్రాంతాల వారికి ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు. ముఖ్యంగా తడిసిన స్తంభాలను ముట్టుకోకుండా ఇంట్లో ఉన్న కరెంటు బోర్డు లోని తడి చేతులతో కాకుండా పొడి చేతులతో తాకవలెను. ఏమన్నా సమస్యలు ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి గాని ఏఈకి గాని లేకపోతే 1912 కు ఫోన్ చేసి చెప్పవలెను. చిన్నపిల్లలు కరెంటు వస్తువులకు దూరంగా ఉంచవలెను. అలాగే బట్టలు తడి ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండవలెనని తెలియజేయడం జరుగుతున్నది.

## 20న వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ఈనెల 20వ తేదీ ఆదివారం స్థానిక వై.ఎం.ఆర్. కాలనీలోని సరస్వతీ విద్యా మందిరం రోడ్డు నందు గల శ్రీ వాసవి కాటన్ మర్చంట్స్ కళ్యాణ మండపము నందు వాసవీ కాటన్ మర్చంట్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. మదురై అరవింద్ హాస్పిటల్ వారి తిరుపతి శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరము ఏర్పాటు చేశామని వివరించారు. కంటి శుక్లము యొక్క ఆపరేషన్లు వారే ఉచితముగా తిరుపతికి తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయించి భోజన వసతి కల్పించి మరల వారే మరుసటి రోజు మన ఊరికి పంపగలరని తెలిపారు. ఇతర కంటి సమస్యలకు పరీక్ష చేసి తగిన సలహాలు ఇస్తారన్నారు. కావున ఆసక్తి గలవారు వై.ఎం.ఆర్ కాలనీ సాయిబాబా మందిరము నందు ముందుగా పేర్లు నమోదు చేసుకొనవలసినదిగా కోరారు.

## మద్యంతో జగన్ వేలకోట్లు దోచుకున్నాడు

### - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



**అమరావతి, సూర్య వాస్తవం:** ఐదేళ్లలో జగన్ మద్యం ద్వారా వేల కోట్ల రూపాయలను దోచుకున్నాడని. రాష్ట్రాన్ని జగన్ క్యాష్ ఆంధ్రప్రదేశ్ గా మార్చారని. కల్తీ మద్యంపై జగన్ మాట్లాడటం ఆశాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా దుయ్యబట్టారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పిచ్చిమందు అమ్మడం ఫేక్ ముందు తాగి ఎంతోమంది ప్రాణాలను బలి తీసుకున్నారని ఆయన విమర్శించారు మద్యం పాలసీపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు జగన్ పాలనలో ఊరూరా బెల్ట్ షాపులు పెట్టి పిచ్చి ముందు అమ్మారని ఆయన విమర్శించారు, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే జగన్ ప్రభుత్వమేనని ఆయన విమర్శించారు రాష్ట్రంలో ప్రజలంతా కూడా జగన్ పై దుమ్మెత్తి పోసారని అందుకే 11 సీట్లకు పరిమితం చేశారని ఆయన విమర్శించారు అవినీతికి ఆస్కారం లేకుండా కుటమి ప్రభుత్వం పారదర్శకంగా లాటరీ ప్రక్రియ ద్వారా మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గ్రామ పంచాయతీ వ్యవస్థ నిర్దిరమైందని ఆయన ఆరోపించారు. కేంద్రం నిధులను కూడా జగన్ దారి మళ్ళించారని గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో అరాజక పాలన సాగిందని పోలీసు వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు. తప్పుడు కేసులు పెట్టి ప్రతిపక్షా నేతలను జగన్ వేధించారని ఆయన ఆరోపించారు. చంద్రబాబుకు అలా సంపాదించడం తెలియదని. సంపదను సృష్టించి అమరావతి రాజధాని పోలవరంలను పూర్తి చేయాలని లక్ష్యంతోనే చంద్రబాబు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబుపై అవాకులు చివాకులు పేలుతున్న సజ్జలకు ప్రజలై బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. చంద్రబాబును విమర్శించే స్థాయి సజ్జలకు లేదని ఆయన తెలిపారు.

# భారీ వర్షాల విపత్తును ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తాం

### - అన్నమయ్య జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్





**రాయచోటి, సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాగల రెండు రోజులపాటు అన్నమయ్య జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనతో భారీ వర్షాల విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇందులో బాగంగా రాజంపేట డివిజన్ రైల్వే కోడూరు మండలంలో చెరువులు, నదులు, గతంలో వరదలు వర్షాలకు గురైన కాలనీలలో తాజా పరిస్థితిని అంచనా వేయడానికి మంగళవారం డ్రోన్లను వినియోగించడం జరిగింది. జిల్లాలో 14 నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కోడూరుకు అత్యధిక వర్ష పాతం సూచన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడానికి సెట్టిగుంట గ్రామ చెరువు, గుంజనా నది పరిధిలోని ధర్మపురం కాలనీ, ఆంజనేయ కాలనీ, గాండ్ల కాలనీ, నరసరాం పేటలలో డ్రోన్ల ద్వారా సర్వే చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయడం జరుగుతోంది. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, బ్రిడ్జిల వద్ద నిన్నటికి నేటికి పరిస్థితుల్లో తేడా తెలుసుకోవడానికి డోన్ల యొక్క వీడియో విజువల్స్, ఫోటోలు ఉపయోగపడుతున్నాయి. చెరువు కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టడానికి ఈ డ్రోన్ సాంకేతికత ఉపయోగపడుతుంది. వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించడం జరిగింది. వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు, అవసరమైన చోట పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండలం, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై జేసి ఆదర్శ రాజేంద్రన్ తో కలిసి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ సమీక్షించడం జరుగుతోంది. వర్షాలు తగ్గేవరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.

**కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు:** భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి నందలి జిల్లా కలెక్టరేట్‌లో 08561-293006 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ లో 24/7 ప్రకారం సిబ్బందిని విధులకు నియమించడం జరిగింది.

# రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి




**పలాస, సూర్య వాస్తవం:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విజయవాడలో అక్టోబర్ 18న నిర్వహిస్తున్న ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఐ.ఎఫ్.టి.యు శ్రీకాకుళం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. బుధవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ ఆటో స్టాండ్‌లో సదస్సుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన అనంతరం ఐఫ్టియూ జిల్లా కమిటీ నాయకులు పోతనపల్లి మల్లేశ్వరరావు, బర్ల గోపి మాట్లాడారు. కేంద్ర సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో దూకుడుగా కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల గురించి పట్టించు కోవడంలేదని, కార్మికుల శ్రమ శక్తిని పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నా యని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం “ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” స్థానంలో “స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్” తీసుకొచ్చి కార్మికులను మరింత దోపిడీకి గురిచేసి అభద్రతలోకి నెట్టే పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. తెల్ల బంగారంగా ఉన్న పలాస జీడి కార్మికులకు మౌలిక వసతులు కల్పనలో ఇ.ఎస్.ఐ సదుపాయం కావాలని అన్నారు. ఇలాంటి విషయాలను చర్చించడానికి ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మిక సమస్యల మీద ప్రత్యేక కేంద్రీకరణతో కృషి చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా కమిటీ సభ్యులు పోతనపల్లి మల్లేశ్వరరావు, బర్ల గోపి అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గోరకల బాలకృష్ణ, చెల్లూరు బైరేగి ఆటో యూనియన్ కార్మికులు కోనారి వల్లభరావు, మద్దిల పాపారావు, సుబుద్ధి మురళి, పలువురు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మూగబోయిన సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్




**కరీంనగర్, సూర్య వాస్తవం:** సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ మూగబోయింది. టెక్స్ టైల్ పార్క్ బంద్ అయింది. సాంచల చప్పుడు ఆగిపోవడంతో నేతన్నల బతుకు భారంగా మారింది. వస్త్ర సంక్షోభంతో ఉపాధి లేమి వల్ల నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆగిన ఆ'దారానికి' చేయూత కరువై సిరిసిల్ల ఉరిశాలగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వస్త్ర సంక్షోభంతో టెక్స్ టైల్ పార్క్ బాలారిష్టాలను ఎదుర్కొంటూ మూతపడడంతో నేతన్నల బతుకులు బజారునపడి పుట్టెడు కష్టాలను అనుభవిస్తున్నారు.నేతన్నలకు నిలయమైన సిరిసిల్ల నేడు వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఏడు వేల మంది నేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు 20 ఏళ్ల క్రితం 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తొలిసారిగా సిరిసిల్ల సమీపంలోని బద్దెనపల్లి శివారులో 65 ఎకరాల్లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. 56 యూనిట్లలో మొదలైన టెక్స్ టైల్ పార్క్ 2009 వరకు 88 యూనిట్లకు చేరుకుని ఎంతో మందికి ఉపాధి కల్పించింది. దినదినం దిగజారిపోయి బాలారిష్టాలను ఎదుర్కొంటూ చివరకు పాతిక యూనిట్లకే పరిమితమై ప్రస్తుతం పనిచేయని పరిస్థితి ఏర్పడింది. గతంలో టెక్స్ టైల్ పార్క్ లోని యూనిట్లకు 50 శాతం సబ్సిడీపై విద్యుత్ సప్లై చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రి కేటీఆర్ చొరవతో విద్యుత్ రాయితీని రీయింబర్స్మెంట్ గా అందించారు. ప్రస్తుతం సబ్సిడీ లేక పెరిగిన విద్యుత్ ఛార్జీలతో నేసిన గుడ్డకు గిరాకీ కానరాక ప్రభుత్వ ఆర్డర్స్ రాక ఆర్థిక ఇబ్బందులతో పరిశ్రమను ఈనెల 6 నుంచి బంద్ చేశారు. వస్త్ర పరిశ్రమ బంద్ కావడం ఈ సంవత్సరం ఇది రెండోసారి. ప్రస్తుతం పరిశ్రమ మూగబోయి పది రోజులు అవుతున్నా పట్టించుకునే వారు కానరాగ ఎప్పుడు తెరుచుకుంటుందో తెలియక నేతన్నలు ఆందోళన చెందుతున్నారు.సిరిసిల్ల టెక్స్ టైల్ పార్క్, పవర్ లూమ్ పరిశ్రమపై ఏడు వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. టెక్స్ టైల్ పార్క్ బంద్ తో 1500 మంది, పవర్ లూమ్ పరిశ్రమ నడవక మరో ఐదు వేల మంది ఉపాధి కోల్పోయారు. వారి బతుకులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. పని చేస్తేనే పూట గడిచే పరిస్థితిలో ప్రస్తుతం పదిరోజులుగా వస్త్ర పరిశ్రమ బంద్ కావడంతో చేసేందుకు పని లేక వేరే పని చేయలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బతుకమ్మ దసరా పండుగ రోజున నేత కార్మిక కుటుంబాలు పస్తులుండే పరిస్థితులు ఏర్పడ్డాయి. చేతినిండా పనిలేక కడుపునిండా తిండి తినలేక దీనావస్థలు ఎదుర్కొంటున్నారు. కార్మిక కుటుంబాలను కదిలిస్తే కన్నీటి పర్యంతం అవుతూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఆర్డర్ లు ఇచ్చి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు. గతంలో బతుకమ్మ చీరల ఆర్డర్స్ తో చేతి నిండా పని దొరికి పండుగను ఘనంగా జరుపుకున్నామని ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో పండుగ కూడా సరిగ్గా జరుపుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పవర్ లూమ్ పరిశ్రమ బంద్ తో కొందరు బీడీలు చేస్తూ ఉపాధి పొందుతుండగా మరికొందరు దినసరి కూలీలుగా మరి పని చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఆదుకుంటేనే తమకు బతుకు దెరువు, లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన చెందుతున్నారు.సిరిసిల్లలో వస్త్ర సంక్షోభానికి నేత కార్మికుల ఆర్థిక ఇబ్బందులకు అనేక కారణాలు ఉన్నాయి. అమలుకు నోచుకోని పాలకుల హామీలు, అధికారుల అనాలోచిత విధానాలు నేతన్నల బతుకులను ఆగం చేస్తున్నాయి. వస్త్ర పరిశ్రమలో మూడు అంచెల విధానం నేత కార్మికుల బతుకులను దుర్భరం చేస్తుంది. యాజమాని, ఆసామి, వర్కర్ మూడంచెల విధానం ఉండడంతో ప్రభుత్వం ఏ సహాయం చేసిన యాజమాని, ఆసామికే చెందుతుంది. రోజంతా మగ్గంపై పని చేసే వర్కర్ నేత కార్మికుడికి చేరడం లేదు. ముడి సరుకులు యాజమాని కొనుగోలు చేసి ఆసామికి అప్పగిస్తాడు. ఆసామి మరమగ్గాలపై నేత కార్మికులతో గుడ్డను నేయిస్తాడు. అలా నేస్తే పాలిస్టర్ గుడ్డకు మీటర్ కు రూపాయి నుంచి రుపాయి 20 పైసలు, కాటన్ గుడ్డకు మీటర్ కు రూ. 1.60 పైసల నుంచి రెండు రుపాయల వరకు కార్మికుడికి చెల్లిస్తారు. రెక్కల కష్టం పైనే కార్మికుల బతుకులు ఆధారపడి ఉంటాయిపరిస్థితుల్లో వర్కర్ నే ఓనర్ చేసేలా ప్రభుత్వం చేయుతనిచ్చి నాలుగు మగ్గాలు కొనుక్కొని నడిపించుకునేలా సహకరిస్తే కార్మికుల బతుకులు బాగుపడతాయంటున్నారు కార్మిక సంఘాల ప్రతినిధులు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఏ సహాయం చేసిన అది యాజమానికి, ఆసామికి చెందుతుందే తప్ప కార్మికుడికి గోరంత కూడా దక్కడం లేదంటున్నారు. ఈ పరిస్థితి పోవాలంటే వర్కర్ టూ ఓనర్ సిస్టమ్ అమలు చేసి కార్మికులు స్వంతంగా పవర్ లూమ్స్ ఏర్పాటు చేసుకునేలా వంద కోట్లు కెటాయించాలని కోరుతున్నారు.ఏడేళ్ళుగా బతకమ్మ చీరలతో సిరిసిల్ల నేత కార్మికులకు చేతినిండా పని దొరికి ఇబ్బంది లేకపోయింది. కానీ, ఈసారి బతుకమ్మ చీరలు లేక ప్రభుత్వ ఆర్డర్స్ విరివిగా రాకపోవడంతో పవర్ లూమ్ పరిశ్రమ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు వస్త్ర సంక్షోభంతో పవర్ లూమ్ పరిశ్రమ బంద్ పాటిస్తుండగా మరో వైపు కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ కేంద్రంగా యారన్ డిపో మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా ఉపాధి లభిస్తుంది. యారన్ డిపోకు 50 కోట్ల నిధులు మంజూరు చేసింది. యారన్ డిపోకు తొలి అడుగు పడడంతో దాదాపు 30 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరినప్పటికి...

అది ఎప్పుడు వినియోగంలోకి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. నేతల మాటలు కోటలు దాటినా నేతన్నల బతుకులు మాత్రం మారడం లేదు. ఇలాంటి పరిస్థితిలో ఆగిన ఆ'దారం' తెగ్గిపోకుండా... నేతన్నల బ్రతుకులు చితికి పోకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిశగా పాలకులు, అధికారులు ఆలోచించి నేతన్నలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపాల్సిన అవసరం ఉంది.

## అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

### - జేసీ అదితి సింగ్



**కడప బ్యూరో, సూర్యవాస్తవం:** తుఫాను కారణంగా జిల్లాలో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. తుఫాను కారణంగా జిల్లాలో మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముందస్తుగా తీసుకున్న చర్యలు, తీసుకోవలసిన చర్యలపై జిల్లా స్థాయి అధికారుల నుండి మండల స్థాయి అధికారుల వరకు బుధవారం టెలికాన్ఫరెన్సు ద్వారా జేసి సమీక్షించి తగు ఆదేశాలను జారీచేశారు. ముందుగా ఆయా శాఖల అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ వర్షాల కారణంగా ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా ముందస్తు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని, టామ్ టామ్ లేదా మైకుల ద్వారా (పబ్లిక్ అడ్రస్ సిస్టం) ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆర్డీవోలు, తహశీల్దార్లను ఆదేశించారు. అనుకోని అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ముందు జాగ్రత్తగా అనువైన ఆశ్రయ కేంద్రాల (షెల్టర్స్) ను గుర్తించాలన్నారు. అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా మున్సిపల్, వైద్య, ఆరోగ్యం, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , విపత్తు నిర్వహణ (అగ్నిమాపక) తదితర శాఖల అధికారులు, వారి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అలాగే అధికారులు అందరూ జిల్లా కేంద్రం వారు పనిచేసే స్థానంలోనే అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలు ఆగిపోయే వరకు సెలవులు మంజూరు చేయమని అంటూ ఇప్పటికే ఎవరైనా సెలవుల్లో ఉంటే ఆ సెలవులని రద్దు చేసుకుని విధులకు హాజరు కావాలన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంతో పాటు డివిజన్ కేంద్రాల్లో 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. ఇదే విదంగా అన్ని మండల కేంద్రాల్లో 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని, అందులో షిఫ్ట్ సిస్టం లో పని చేసే విధంగా సిబ్బందిని నియమించాలన్నారు. ప్రజల నుండి కంట్రోల్ రూమ్ కి కాల్స్ వచ్చిన వెంటనే తగు సహాయం అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఎక్కడైన వాటర్ లాగింగ్ ఉంటే వెంటనే ఆ నీటిని క్లియర్ చేయాలన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరా ఉండాలన్నారు. చెరువులు, కాల్వలు, ప్రాజెక్టుల వద్ద సిబ్బందిని ఉంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియచేయాలన్నారు.

**కంట్రోల్ రూమ్ నెంబర్లు:** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562 – 246344
ఆర్డీవో కార్యాలయం, కడప : 89854 29256
ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 9618804882
ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 917013323862
ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 85200 82425బీ 95422 99885

## తుఫానుతో దళితులను ఆదుకోవాలి



**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు మండలం నంద్యాలం పేట గ్రామపంచాయతీ గంగవరం దళితులను గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రెండు ఇల్లు కూలి, దెబ్బతిన్న ఇండ్లలో నివాసంకు భయపడితారుపట్టల కింద. జీవిస్తున్న దళితులను ప్రభుత్వ అధికారులు ఎవరు కూడా ఆ గ్రామాన్ని పరిశీలించి ఆదుకునే ఆలోచన చేయకపోవడం చాలా దారుణమని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ అన్నారు.గ్రామ దళితుల ఆవేదనను విన్న రమణ మాట్లాడుతూ మైదుకూరు మండల అధికారులు, నంద్యాలంపేట గ్రామపంచాయతీ ప్రభుత్వ అధికారులు వెంటనే గంగవరం ఎస్సీ కాలనీ లోపర్యటించి దళితులను వెంటనే ఆదుకోకపోతే ఆ గ్రామంలోని ఏ ఒక్క దళిత కుటుంబానికి ఏం జరిగినా మండల గ్రామ పంచాయతీ అధికారులె బాధ్యత వహించవలసి ఉంటుందని కావున వెంటనే ప్రభుత్వ అధికారులు ఆ గ్రామాన్ని పరిశీలించి ఆదుకొనే చర్యలు చేపట్టాలని రమణ కోరడం జరిగింది.

## కారు ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో దంపతులు తీవ్రంగా గాయపడినట్లు మదనపల్లి వన్ టౌన్ సీఐ చాంద్ భాషా తెలిపారు. మండలంలోని కోళ్ల బైలు గ్రామం, జగన్ కాలనీకి చెందిన దంపతులు వెంకటరమణ 40, మేనక 35, బైక్ లో మదనపల్లి పట్టణంలోకి వచ్చి, తిరిగి జగన్ కాలనీకి బైక్ లో బయలుదేరారు. స్కూటర్ మార్గ మధ్యంలోని అమ్మ చెరువు మిట్ట గంగమ్మ గుడి వద్దకు రాగానే, ఓ కారు వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరినీ 108 వాహనాలు అందుబాటులో లేక పోవడంతో ప్రైవేట్ ఆటోలలో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసరంభాగం డాక్టర్లు పరీక్షించి, వైద్య చికిత్సల అనంతరం, వారిలో మేనక పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రెఫర్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# చెరువు కట్టలు తెగిపోకుండా చర్యలు

**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో చెరువుల స్థితిగతులను పరిశీలించారు. బుధవారం చీకిలబైలు పంచాయతీలోనవెంకటమ్మ చెరువు, కదిరమ్మ చెరువు, మేడిపల్లి చెరువు కట్టలను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి రంగప్ప, తహసిల్దార్ ఖాజాబీ, ఆర్.ఐ రెడ్డప్ప, ఇరిగేషన్ ఏఈ రాయల్ బాబు, రాజేంద్రప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



భారీ వర్షాలకు చెరువు కట్టలు తెగిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో మూడు రోజులుగా నియోజకవర్గంలో వర్షాలు కురుస్తున్నాయని, ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. భారీ వర్షాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు సహాయ, సహకారాలు అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని సూచించారు.

# ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వద్దంటే వద్దు..!

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వద్దంటే వద్దని, వీటి వాడకమూ... క్యాన్సర్ కారకమే అని నిపుణులు చెబుతున్నారు. మరి వీటి వెనుక ఆంతర్యమేమిటో తెలుసుకుందామా.... ప్లాస్టిక్ ప్లేట్లు, టీ కప్పులు, ప్లాస్టిక్ గ్లాసులు వాడకాన్ని మానేసి, వాటి బదులు స్టీల్ ప్లేట్లు, గాజు గ్లాసులు, స్టీల్ గ్లాసులు వాడి మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎలాంటి చెడు అలవాట్లు లేని చాలామంది వ్యక్తులు క్యాన్సర్ బారిన పడి చనిపోతున్నారు. మద్యం గుట్కా పాన్ మసాలా సిగరెట్లు వంటి అలవాటు లేకున్నా క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఇందుకు ముఖ్య కారణం మనము హోటల్లో అన్నం పార్సెల్ తీసుకునేటప్పుడు హోటల్లో అన్నం పార్సల్ కట్టేవారు పేపర్ ప్లేట్ పెట్టి వేడి వేడి అన్నాన్ని పార్సిల్ కడతారు. ఆ పేపర్ ప్లేట్ కు ఉన్న ప్లాస్టిక్ కరిగి అందులో ఉన్న రసాయనాలు అన్నంలోకి వెళ్లడం, అలాగే కూరలు కూడా వేడివేడి కూరలు ప్లాస్టిక్ కవర్లలో కట్టించడంతో అందులోనే రసాయనాలు కూరలోకి వెళ్లి క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. అయినా కూడా మనం వాటిని లెక్కచేయకుండా హోటళ్లకు వెళ్ళినప్పుడు పేపర్ ప్లేట్ లో అన్నం పెట్టించుకుని తింటున్నాం దాన్ని ఉండ జరిగే అనర్థాలను మనం పట్టించుకోవడమే లేదు. ఉదయం, సాయంత్రం బజారులో స్నేహితులతో కలిసి టీ తాగేటప్పుడు



టీ దుకాణ యజమాని గాజు గ్లాసులో టీ వేస్తూ ఉంటే వద్దు వద్దు పేపర్ గ్లాసు లో టీ వేసి అని మన అంతకు మనమే క్యాన్సర్ ను కొని తెచ్చుకుంటున్నామని ఎవరికీ అర్థం కావడం లేదు. ఆ ఈ టీ కప్పులో ఉన్న ప్లాస్టిక్ కరి క్ కరిగి మన కడుపులోకి వెళ్లడం వల్ల క్యాన్సర్ బారిన చాలామంది పడుతున్నారు. మరీ దారుణం ఏమిటంటే హోటల్లో ఇడ్లీ నూడికించేందుకు ప్లాస్టిక్ పేపర్ పై ఇడ్లీ పిండి వేసి ఉడికిస్తున్నారు ఆ ప్లాస్టిక్ పేపర్లోని రసాయనాలు ఇడ్లీలోకి చేరి త్వరగా క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. మున్సిపల్ అధికారులు స్పం దించి పట్టణంలో ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ ప్లేట్లను, ప్లాస్టిక్ గ్లాసులను, నివారించాల్సిన అవసరం



ఎంతైనా ఉంది. ప్రజలు క్యాన్సర్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉంది. పట్టణంలో తూ తూ మంత్రంగా దాడులు జరగకుండా, ప్రతిరోజు దాడులు నిర్వహిస్తే ప్లాస్టిక్ రహిత పులివెం దుల గా తీర్చిదిద్దే అవకాశం ఎంతైనా ఉంది. మరిఏం జరుగుతుందో వేచి చూద్దాం. దాడులు జరిగాయి విక్రయాలు ఆగాయా??

కాగా ఈ ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసుల విక్రయాల దుకాణాలపై ఇటీవల అధికారులు దాడి నిర్వహించారు. కానీ ఇప్పటికీ పట్టణంలో అక్కడక్కడా ఇవి కనిపించడం గమనార్హం. ప్రజల ప్రాణాలకే ప్రమాదకరమైన ఈ ప్లాస్టిక్ ప్లేట్లు గ్లాసుల విక్రయాలకు అడ్డుకట్ట పడేది ఎన్నడూ అని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

# దువ్వూరులో ఎడతెరిపిలేని వర్షం

**దువ్వూరు, సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వైయస్ ఆర్ జిల్లా దువ్వూరు మండలంలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు బుధవారం తీవ్ర రూపం దాల్చాయి. దువ్వూరు మండలంలో 25 వ తేదీ రాత్రి నుండి ఎడతెరిపిలేని వర్షం కురుస్తుంది. దీంతో కాలువలు, కుంటలు,పంట పొలాల్లో, రోడ్లు అన్ని జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా బయట తిరగొద్దని పిడుగులు పడే అవకాశం ఉండడంతో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వర్షపు నీరు అత్యధికంగా నిల్వ ఉండే ప్రదేశాల్లో ఇప్పటికే ప్రత్యేక అధికారులతో తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ప్రజలు కంట్రోల్ రూమ్ కు తెలపాలని, మీడియా కూడా అందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని,



కడపజిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల లకు సెలవు ప్రకటించారు. మండలంలో బుధవారం ఉదయం కు 49.6 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు మండల గణాంక అధికారి అధికారి ప్రమీల తెలిపారు. మండలంలోని దాసరిపల్లె, నీలాపురం, రాంసాయి నగర్, మూడిండ్లపల్లె, బాలయపల్లె, మదిరేపల్లె, పెద్దసింగనపల్లె, చిన్నసింగనపల్లె, చల్లబసాయపల్లె, గొల్లపల్లె,



కటికపల్లె, రామాపురం, చింతకుంట, మిర్జాఖాన్ పల్లె, మనేరాంపల్లె, గడిపాడు, దువ్వూరు, కానగూడూరు, జిల్లెళ్ళ తదితర గ్రామలల్లో అనేక చోట్ల పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి ఇప్పటికే వేరుశనగ, మొక్కజొన్న, కెపి ఉల్లి పంట, పెద్ద బాళ్లారి ఉల్లిపంట, మినుము, పంటలకు చాలా చోట్ల మునిగిపోవడంతో పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళనలో గురవుతున్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** పల్లె పండుగ తో గ్రామాల అభివృద్ధి జరుగుతోందని అధికారులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మూలవారిపల్లె గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో గ్రామంలోని భాషా కూల్ డ్రింక్ షాప్ వద్ద నుండి నాగుల సుబ్బమ్మ ఇంటి వరకు నూతన సిసీ రోడ్డు నిర్మించుటకు సర్పంచ్ మాచిరెడ్డి కొండా రెడ్డి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సీతంపల్లె గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి అధికారులు భూమి పూజ నిర్వహించారు. అనంతరం గ్రామాలలోని టిడిపి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన పంచాయతీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి, అభివృద్ధి పనులకు అంచనా వేసి వెంటనే నిధులు మంజూరు చేయించి, పనులను ప్రారంభించేందుకు భూమి పూజ నిర్వహించామని వివరించారు. పంచాయతీ సెక్రెటరీ ఎం ఈశ్వరమ్మ, పంచాయతీరాజ్ డిఇ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎండిఓ సూర్యనారాయణ రెడ్డి , సర్పంచ్ మాచిరెడ్డి కొండారెడ్డి, ఏం మల్లికార్జున రావు, సిగినేని కొండారెడ్డి, మంచి శివకుమార్, దండు శ్రీనివాసులు, పిట్టి రాజేష్, భాస్కర్ రెడ్డి, కే రఘురాం రెడ్డి, ఎం రాజశేఖర్ రెడ్డి, సీతంపల్లె టిడిపి నాయకులు చంద్ర, పలువురు టిడిపి నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## యువకుడిపై దాడికి పాల్పడ్డ వారిపై కేసు



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** మదనపల్లె మల్లికార్జున సర్కిల్లో మంగళవారం రాత్రి యువకుని పై పలువురు దాడికి పాల్పడ్డ ఘటనపై పోలీసులు స్పందించారు. మూకుమ్మడిగా దాడి చేసిన పలువురిపై కేసులు నమోదు చేశారు. ఎందుకు సంబంధించి వన్ టౌన్ ఎస్ఐ అన్సర్ భాష తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, చీకిలబైలు గ్రామం, ర్లపల్లి కు చెందిన జగదీష్, రెడ్డి భాషలు స్నేహితులు. వీరి దగ్గర నాలుగు నెలల క్రితం చంద్ర కాలనీకి చెందిన దేవా, సురేష్ లు బుల్లెట్ బైక్ ను బార్లపల్లి జగదీష్, రెడ్డి భాషాల వద్ద కుదవ పెట్టారు. ఆ బండిని విడిపించుకు వెళ్లాలని జగదీష్, రెడ్డి భాషాలు దేవ సురేష్ లను ఒత్తిడి తెస్తూ వచ్చారు. ఈ వ్యవహారం చివరకు తాలూకా పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. మంగళవారం రాత్రి తాలూక పోలీస్ స్టేషన్లో పంచాయతీ తెగకపోవడంతో స్థానిక మల్లికార్జున సర్కిల్ వద్దకు చేరుకున్నారు. అక్కడ మాట మాట పెరిగి జగదీష్, రెడ్డి బాసాలపై చంద్ర కాలనీకి చెందిన దేవా, సురేష్, భాస్కర్, వెంకీ మరి కొంతమంది కలిసి మూకుమ్మడిగా దాడి చేసి రెడ్డి వస్తాను చితకబాదారు. పోలీసులు రావడంతో దాడికి పాల్పడిన నిందితులు పరారయ్యారు. వన్టౌన్ సిఐ చాంద్ భాషా, ఎస్ఐ అన్సర్ భాష బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# పల్లె పండుగతో మహర్దశ

**- టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి**
**- ఎంపీడీవో రామకృష్ణ**

**దువ్వూరు, సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ చేకూరుతోందని టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ లు పేర్కొన్నారు. బుధవారం మండ లంలోని పెద్ద జొన్నవరం, ఎంకుపల్లె గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశం మేరకు సిసి రోడ్లు నిర్మాణానికి టీడీపీ కన్వీనర్ రమణారెడ్డి, ఎంపీడీవో రామకృష్ణలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం గ్రామ పంచాయతీలను పూర్తిగా విస్మరిం చడం వల్ల గ్రామాభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రస్తుతం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణాభివృద్ధికి నడుంబిగించిందన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని వారు పేర్కొన్నారు.





ఉపాధి హామీ ఎపివో డాక్టర్ వసంత కుమార్ మాట్లాడుతూ పెద్ద జొన్నవరం గ్రామ పంచాయతీ లో 125 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు అయిందన్నారు. ఎంకుపల్లె గ్రామంలో 300 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి 12 లక్షల రూపాయలు వచ్చాయన్నారు. మూడిండ్లపల్లె పంచాయతీలో 325 మీటర్లు సిమెంటు రోడ్ల నిర్మాణానికి 9 లక్షల 40 వేల రూపాయలుఅని తెలిపారు. నీలాపురం పంచాయతీలో 125 మీటర్లకు గాను ఐదు లక్షల రూపాయలు మంజూరు తెలిపారు. ఈ పనులను వెంటనే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తెలుగు యువత అధ్యక్షులు ఎన్.రాజశేఖర్రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, వోపీఆర్డీ శివ ప్రసాద్, సర్పంచ్ లు మంచాల రాజ గోపాల్ రెడ్డి, పల్లె రామయ్య, టీడీపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, గోరెంట్ల గురు రాఘవేంద్ర, బాలిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, మంచాల కొనిరెడ్డి, నాగ బుసానం ఉపాధి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌లు ప్రారంభం

**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప జిల్లాలో ప్రజల అవసరాలు తీర్చేందుకు అనుగుణంగా 7 ఇసుక రీచ్లను ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తెలిపారు. పెండ్లిమరి మండల పరిధిలోని నంది మండలం కొత్త గంగిరెడ్డిపల్లి, కొండూరు, మాచనూరు, వల్లూరు మండలంలోని పైడి కాలువ, కొండాపురం మండలంలోని బెడుదురు, చక్రాయపేట మండల పరిధిలోని మారెళ్ళ మడక ఆయా ప్రాంతాలలో ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# సీఐ రామకృష్ణ వాహనాలు తనిఖీ



**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద వాహన తనిఖీలు చేపట్టిన వన్ టౌన్, పోలీసులు సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు ప్రతి వాహనం యొక్క రికార్డులను, పెండింగ్ చలానాల పరిశీలన. మూడు పెండింగ్ చలాన్ ల కంటే ఎక్కువ ఉంటే వాహనాన్ని సీజ్ చేస్తామన్న సిఐ రామకృష్ణ. ప్రజలు తమ వాహనం యొక్క పెండింగ్ చలానాలను సకాలంలో చెల్లించడంతోపాటు వాహనం రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని సూచన ఇచ్చారు.

# అర్హులైన పేదలకు భూములు పంపిణీ చేయాలి

**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి మండలంలోని అర్హులైన పేదలందరికీ సాగు భూములు ఇవ్వాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు అన్నారు. బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములు వాగులు,వంకలు, గుట్టలు సైతం భూ కబ్జాదారులు గత ప్రభుత్వంలో అసైన్మెంట్ కమిటీ జరగకుండానే ఒక్కొక్కరి పేరున 5 ఎకరాలు 10 ఎకరాలు పట్టాలు పొందారు కానీ, మండలంలో అన్ని రకాలుగా అర్హత ఉన్న నిరుపేదలకు మాత్రం గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏడు విడతల భూ పంపిణీలో అరకొరగా భూములు పంపిణీ చేసి అవి కూడా దళిత, బడుగు బలహీన వర్గాలకు ఏమాత్రం సాగుకు





ఉపయోగపడని భూములు ఇచ్చారు అని మండిపడ్డారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కూడా నిరుపేదలకు మాత్రం జానెడు జాగా కానీ సెంటు భూమి కానీ పంపిణీ చేయలేదు అని అన్నారు. కనీసం కూటమి ప్రభుత్వమైన కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వారి పట్టాలు రద్దుచేసి అర్హులైన నిరుపేదలందరికీ ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు సాగుభూమి పంపిణీ చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కే ఓబులేష్, రెడ్డి చరణ్, నరేష్, సురేష్, మహిళా కార్యకర్తలు భాగ్యమ్మ, లక్ష్మీదేవి, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

# 28 వ డివిజన్లో డ్రైనేజీ పూడికతీత

**- టిడిపి యువ నాయకుడు బి అబ్దుల్లా**



**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో కడప నగరంలో గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశం అనుసారం కడప నగరంలోని 28వ డివిజన్ శారదా నిలయం స్కూల్, బుచ్చర స్ట్రీట్ లలో డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి వర్షపు నీరు డ్రైనేజీ నీరు వెళ్లేందుకు కార్పొరేషన్ అధికారులతో కలిసి తొలగించడం జరిగిందని అబ్దుల్లా పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో తప్ప బయటకి రా వద్దని సూచించారు ఎమ్మెల్యే మాధవి రెడ్డి పర్యవేక్షణలో కడపలో తుఫాన్ సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఖాదర్ భాషా దానం కడప మున్సిపల్ కార్పొరేషన్ సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాలకు నూతన శోభ

**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు, చింతకుంటపల్లి, అనంతపురం ఈడిగపల్లి లో సిసి రోడ్ల నిర్మాణానికి లక్ష్మి ప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు



ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఆనంతరం కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల నాయకుడు యనమల మదనమోహన్, రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో రెడ్యం సోదరులు





**మైదుకూరు, సూర్య వాస్తవం:** ఖాజీపేట మండలం, బోయపల్లె గ్రామానికి చెందిన మిట్ట చెన్నారెడ్డి ఏకైక పుత్రుడు చి"లక్ష్మీనారాయణ రెడ్డి, చి"ల" సౌ' ఆశ వర్ధన వివాహం మైదుకూరు పట్టణంలోని ఎస్ సి సి ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఖాజీపేట మండలం, కూనవారిపల్లె గ్రామానికి చెందిన కూన నాగ శివారెడ్డి ఏకైక పుత్రిక చి"ల" సౌ'నాగజ్యోతి, చి" మేఘనాథ రెడ్డిల వివాహం ఖాజీపేట సమీపంలోని జి.ఏ ఫంక్షన్ హాల్లో జరిగింది. మైదుకూరు పట్టణానికి చెందిన వైసిపి నేత షేక్ మదీనా దస్తగిరి అన్న కీ"శే" షేక్ అబ్దుల్ గఫూర్ సాహెబ్ ద్వితీయ పుత్రుడు బర్. ఖుర్దార్ షేక్ అలీ సుల్తాన్ వలిమా వేడుక కె ఎస్ సి కళ్యాణ మండపంలో జరిగింది. పై కళ్యాణ వలీమా వేడుకల్లో వైసిపి నేత , ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నేత కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొని నూతన వధూ వరులు కలకాలం చూడ ముచ్చటైన జంటగా ఉండాలని అక్షింతలుచల్లి దీవెనలు అందించారు.

# చంద్రబాబు మళ్లీ జైలుకు పోక తప్పదు

**వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి**

**వైయస్ ఆర్ జిల్లా, సూర్య వాస్తవం ప్రతినిది:** చంద్రబాబును ఆనాడు అరెస్టు చేస్తే పెద్ద ఎత్తున గగ్గోలు పెట్టారు. అన్యాయంగా అరెస్టు చేశారంటూ బార్యా, పిల్లలు, దత్త పుత్రుడు అంతా గోల చేశారు. ఆనాడు ఈడీ ఇచ్చిన సమాచారం మేరకు అరెస్టు జరిగింది. ఇప్పుడు ఈడీ వారి ఆస్తులను కూడా అటాచ్ చేసింది. ఇప్పుడు స్కిల్




అక్రమాలు చంద్రబాబు కనుసన్నల్లోనే జరిగిందని తేలింది. పెద్ద ఎత్తున నిధులు స్వాహా చేసేందుకు చంద్రబాబు పెద్ద స్కెచ్ వేశాడు. షెల్ కంపెనీలతో 370 కోట్లు కొట్టేసి నిరుద్యోగులకు అన్యాయం చేశారు. సీమెన్స్ సంస్థ పేరు చెప్పుకుని. డిజైన్ టెక్ అనే షెల్ కంపెనీ ద్వారా నిధులు కొట్టేశారు. ఆ ఫైల్ డ్రాఫ్ట్ పై అన్నీ చోట్ల చంద్రబాబు సంతకం ఉంది. జరిగిన అక్రమాలన్నీ నిజమే కాబట్టే ఈడి ఆస్తులు అటాచ్ చేసింది. చంద్రబాబు మళ్ళీ జైలుకు పోక తప్పదు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. ఇసుక, మద్యంలో దోచేసుకుంటున్నారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న ఇసుక డంప్‌ను అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాళీ చేశారు. మద్యంలో టిడిపి సిండికేట్ల వల్ల తెలంగాణా కంటే తక్కువ ఆదాయం వచ్చింది. 90 శాతం టిడిపి వారికే వచ్చాయి. మిగిలిన 10 శాతం షాపులు వారిని బెదిరిస్తున్నారు. వీరి అక్రమాలను, అబద్ధపు హామీలను ప్రజలే ప్రశ్నిస్తున్న పరిస్థితి. విజయవాడ వరదల్లో వచ్చిన డొనేషన్స్ కూడా జేబులో వేసుకుంటున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రం ఎటు వెళ్తుందో, ఏమైపోతుందోననే ఆందోళన కలుగుతోంది. ఈ కార్యక్రమంలో పులి సునీల్ కుమార్, నిత్యానంద రెడ్డి పాల్గొన్నారు.

# స్టాల్స్, పార్కింగ్, దుకాణాలు టెండర్లతో మాత్రమే కేటాయించాలి

**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప పెద్ద దర్గాలో స్టాల్స్ మరియు ఇతర ఆదాయాలు ఇచ్చే పార్కింగ్లు, పలు దుకాణాలు వంటివి పారదర్శకంగా టెండర్ల ద్వారా మాత్రమే కేటాయించాలి. దాదాపు 50 లక్షల రూపాయలు ఆదాయం వచ్చే ఈ యొక్క ఉరుసు ఆదాయాన్ని నేరుగా మ్యానేజ్మెంట్ వారి జోబులలో వెళ్లకుండా ప్రభుత్వం విజిలెన్స్ కనుసందలలో



ప్రత్యేక అధికారిని నియమించి నిఘా ఉంచాలి. అనేక అవినీతి ఆరోపణలకు ఎదుర్కొంటున్న ఈ దర్గా మేనేజ్మెంట్ వారిపై ఇటు ట్రిబ్యునల్ లో అటు హైకోర్టులో కూడా కేసులు ఉన్నందున మరియు జిల్లా డిఆర్ఓ రాష్ట్రవక్ఫ్, కూడా విచారణకు ఆదేశించి ఉన్నారు కాబట్టి దయచేసి వన్ మెన్ షో పద్ధతిలో దర్గా ఉరుసు నిర్వహణలు జరగకూడదని ప్రజల మనవి. కొంతమంది దర్గా పెద్దలు ఆరోపణలు ఎదుర్కుంటున్న వారు తమ తప్పులను కప్పిపుచ్చుకోవాలని అనేకమంది అధికార అనధికార రాజకీయ నేతలను ఆశ్రయించి దర్గా ఉరుసు రమ్మని పిలిచినంత మాత్రాన తమ తప్పులు కప్పిపుచ్చుకున్నట్లు కాదని ప్రజల సొమ్మును, అల్లాహ్ ఆస్తిని దుర్వినియోగం చేస్తే తప్పకుండా వారికి తగిన శిక్ష ఇటు కోర్టులోను అటు అల్లా దగ్గర కూడా తప్పదని తెలియజేస్తున్నాం. గతంలో కడప జిల్లా మంత్రి ని అడ్డుపెట్టుక్కిని ఇప్పుడు కొంతమంది అధికార పార్టీ నేతలకు లోంగదీసుకొని తమ తప్పులు, అవినీతి కప్పి పుచ్చుకోవడానికి చేసే ప్రయత్నము, మైనారిటీస్ మంత్రి, కలెక్టర్, సీఈఓ, ఎంఎల్ఏ మాధవరెడ్డి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

# పోలీస్ లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా కొండూరు సతీష్ రాజు తన విధులను ముగించుకొని తన స్వగ్రామం శిబ్యాల వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనం నుంచి కింద పడి ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, డి.ఎస్.పి ఆదేశాలతో సీఐ వరప్రసాద్, సిబ్బంది తన స్వగ్రామం వైకుంఠ రాచపల్లిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. అలాగే పోలీసు శాఖ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# ఎన్.హెచ్ 544డి పనులు వేగవంతం చేయాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం బ్యూరో, సూర్య వాస్తవం:** జిల్లాలో ఎన్.హెచ్ 544డి పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని తాడిపత్రి మండలంలోని తాడిపత్రి, ఆలూరు గ్రామం వద్ద, పుట్లూరు మండలం కొండాపురం గ్రామం వద్ద, నార్పల మండలం వెంకటంపల్లి వద్ద, సింగనమల మండలం నాయనపల్లి మరియు చక్రాయపేట గ్రామాల వద్ద, బుక్కరాయసముద్రం మండలంలో రహదారికి భూసేకరణకు వెళుతున్న గ్రామాల పరిధిలో చేపడుతున్న ఎన్.హెచ్ 544డి పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా త్వరగా చేపట్టాలన్నారు. జిల్లాలోని అనంతపురం వద్దనున్న సోముల దొడ్డి, బుక్కరాయసముద్రం, సింగనమల, నార్పల, పెద్దపప్పూరు, పుట్లూరు, తాడిపత్రి మండలాల గుండా ఎన్.హెచ్ 544డి రహదారి నిర్మించడం జరుగుతుండగా, ఆయాచోట్ల ఆగిన పనులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న నిర్వాసితులతో జాయింట్ కలెక్టర్ మాట్లాడారు. నిర్వాసితులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. భూసేకరణలో మిస్సయిన భూములను విచారించి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత తహసిల్దార్ లను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్ లు పాల్గొన్నారు.

# మరుగున పడిన ప్లాస్టిక్ నిషేధం





**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం :** గత మూడు రోజులుగా వర్షం కారణంగా నగరంలోని మరువవంక కాలువ నివాస ప్రాంతాలలోని డ్రైనేజి కాలువలు దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ముఖ్యంగా ప్లాస్టిక్, థర్మోకోల్ వ్యర్థాలతో పైపులు నిండుకున్నాయి. గట్టిగా వర్షం పడితే డ్రైనేజీలు ఉప్పొంగి రోడ్లపైకి, లోతట్టు ప్రాంతాలలోకి వెళుతుంది. డ్రైనేజి సమీప ప్రాంతాలలోని షాపులు, నివాస ప్రదేశాలు దుర్గంధాన్ని పీల్చలేక షాపులు స్వచ్ఛందంగా మూసుకునేలా అధికారులు చేస్తున్నారు. ఆచారం చెప్పిన హరిదాసు అదే కూటికి ఎగబడినట్లు. ప్లాస్టిక్ నిషేధం అప్పుడు ఇప్పుడు అని కేవలం మాటలకే పరిమితమయ్యారు పాలకులు. బహిరంగ మార్కెట్లో ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు పెట్టి సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినా పట్టించుకునే నాథుడే లేడు. మంచి వాతావరణం పెంపొందించే దిశగా వీరి ప్రయత్నం లేదు. కేవలం ప్రచార ఆర్భాటాలకు, నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి అన్ని పార్టీ నాయకులు తెగ తాపత్రయ పడుతున్నారు. చిత్తశుద్ధి లేని ఇలాంటి నాయకులను ఈసడించుకోవాల్సిన అవసరం పౌర సమాజంపై ఉంది. పండుగలు, జాతరలు, పుట్టినరోజు శుభాకాంక్షలు అన్నింటిలో ఈ ఫోటోలు దర్శనమిస్తున్నాయి ప్లాస్టిక్ తో అందరి జీవితాల్లో విడదీయరాని సంబంధం ఏర్పాటు చేసుకుని అనర్థాలు కొని తెచ్చుకుంటున్నారు. మనం వాడే చెప్పులు ప్లాస్టిక్,రాసె పెన్ను ప్లాస్టిక్, దువ్వుకునే దువ్వెన ప్లాస్టిక్, మంచినీరు త్రాగే బాటిల్ ప్లాస్టిక్, తినే ప్లేట్ ప్లాస్టిక్. మార్కెటు కు, సంతకు, నిత్యావసర సరుకులు కొనడానికి సంచి తీసుకువెళ్లడం లేదు. మటన్, చికెన్ షాపులకు కారియర్లు స్టీల్ బాక్సులు తీసుకువెళ్లడంలేదు, మూడు కవర్లలలో మాంసాన్ని తీసుకుపోతున్నారు . ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి, ప్లాస్టిక్ కవర్లు మూగ జీవాల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్నాయని ఎంత మొత్తుకున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. పొట్టలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల చాల మూగజీవాలు చనిపోయిన ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. ప్లాస్టిక్ వల్ల పశువులు అకస్మాత్తుగా మరణం బారిన పడుతున్నాయి. ఇలా చనిపోయిన పశువుల మాంసాన్ని తినడానికి గద్దలు, కాకులు కూడా ఆసక్తి చూపడం లేదు. తద్వారా జీవావరణం దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి, ఎక్కడ పడితే అక్కడ పడేయడం, ప్లాస్టిక్ కవర్లు డ్రైనేజీలల్లో, మురుగుకాలువలల్లో పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు గురిఅవుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని వదిలించుకోలేక పోతున్నారు. పశువుల్లో ఉన్న జీర్ణ వ్యవస్థ నిర్మాణం ప్రకారం, ప్లాస్టిక్‌ను ఆహారంగా తీసుకుంటున్న విషయం వాటికి తెలిసే అవకాశం లేదు. దీంతో ఆహారంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా వాటి పొట్టలోకి చేరుతున్నాయి. వీటిని జీర్ణం చేసుకునే శక్తి గానీ, విసర్జించడం ద్వారానో, వాంతి చేసుకోవడం ద్వారానో వాటిని బయటకి పంపించే విధానం గానీ పశువుల్లో లేదు. దీంతో పొట్టలో గుట్టలు గుట్టలుగా ప్లాస్టిక్ పేరుకుపోవడంతో అవి పెద్ద ఎత్తున మృత్యువాత పడుతున్నాయి. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం విపరీతంగా మారింది. ప్రతి శుభకార్యంలోను కనీసం ఒక ట్రాక్టరు వ్యర్థం బయటపడుతుంది అంటే అర్థం చేసుకోవచ్చు వ్యర్థంతో ఎంత అనర్థం దాగుందో. సింగల్ యూజ్ ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలి. వ్యక్తులపై జరిమానాలు విధిస్తే ప్రజలు బుద్ధితెచ్చుకుంటారు.





# బీరు బాటిల్‌లో మందు పాతర

**ఖమ్మం, సూర్య వాస్తవం:** తమను వేటాడుతున్న భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు భారీ ప్లాన్ చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా.. బీరు సీసాలో మందుపాతరను అమర్చారు. భద్రతా బలగాలు ముందే గుర్తించడంతో ప్రమాదం తప్పింది. పూసుగుప్ప అడవుల్లో ఈ ఘటన జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టులు భారీ ప్లాన్ వేశారు. భద్రతా బలగాలే లక్ష్యంగా బీరు సీసాలో మందుపాతలను అమర్చారు. మూడుచోట్ల అమర్చిన మందుపాతరలను భద్రతా బలగాలు గుర్తించాయి. బీరు సీసాల్లో ఇంప్రూవైజ్డ్ ఎక్సప్లోజివ్ డివైజ్ (ఐఈడీ) లను అమర్చారు. సీఆర్పీఎఫ్ - 81 బలగాలు కూంబింగ్ చేస్తున్న సమయంలో ఇవి కనిపించాయి. వీటిని జాగ్రత్తగా వెలికితీసి పేల్చేశారు. స్థానిక సీఐ రాజువర్మ వీటి గురించి భద్రతా బలగాలతో చర్చించారు.మావోయిస్టులపై దాడులతోపాటు.. లొంగుబాటును ప్రోత్సహించేందుకు కేంద్రం ఆలోచన చేస్తోంది. మావోయిస్టు ఉద్యమాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా అందుగులు వేస్తోంది. ఇందుకు ఉమ్మడి ఏపీలో అనుసరించిన విధానాలపై అధ్యయం చేయించే యోచన కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాంతి చర్చలు జరిగాయి.గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మావోయిస్టు కార్యాకలాపాలు సాగేవి. కానీ.. ప్రస్తుతం ఒక్క ఛత్తీస్‌ఘడ్‌లోనే వీరి ఉనికి గట్టిగా ఉన్నట్టు కేంద్రం ఒక అంచనాకు వచ్చింది. ఈ నేపథ్యంలో.. ఛత్తీస్‌ఘడ్‌లోని దండకారణ్యంపై భద్రతా బలగాలు ఫోకస్ పెట్టాయి. ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసుకొని వేట కొనసాగిస్తున్నాయి. దండకారణ్యంలో భద్రతా బలగాలు ఇప్పటికే 47 క్యాంపులు ఏర్పాటు చేశాయి. మరో 16 క్యాంపులు పెట్టేందుకు సిద్ధం అవుతున్నాయి. ఈ క్యాంపుల ద్వారా జరిపిన ఆపరేషన్లలో ఇప్పటివరకు 230 మంది మావోయిస్టులు చనిపోయారు. 812 మంది అరెస్టయ్యారు. 723 మంది లొంగిపోయారు. ఈ ఒక్క ఏడాది కాలంలోనే ఏకంగా 1765 మంది మావోయిస్టులు తగ్గిపోయారు. ఒక్క ఏడాదిలోనే 1765 మంది బలం తగ్గడంతో మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గాయని తెలుస్తోంది. అయితే.. కేవలం దండకారణ్యంలో మాత్రం వీరి కార్యకలాపాలు సాగుతున్నాయి.

# మెదక్‌పై దృష్టి..!



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సరైన స్థానాలు దక్కని నియోజకవర్గాల్లో మెదక్ ఒకటి. లోకల్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అన్ని జిల్లాలపై ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ పార్టీ మెదక్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందిరాగాంధీ ఎంపీగా గెలిచిన నేల కావడంతో పూర్వ వైభవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే మంగళవారం గాంధీ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి, మంత్రులు దామోదర్ రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, ఎమ్మెల్యే రోహిత్ రావ్, ఐసీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని మహేష్ గౌడ్ అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముందున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అద్భుతమైన పాలన చేస్తున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగాల కల్పన, ఫ్రీ బస్, రుణ మాఫీ, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, స్కిల్ యూనివర్సిటీ ఇలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని జిల్లా నేతలకు పిలుపునిచ్చారు. ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉండేలా కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో మరింత లోతుగా పని చేయాలని, రాబోయే ఎన్నికలలో మరింత గట్టిగా పని చేయాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నియోజకవర్గ నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. మెదక్ జిల్లాలో మంచి ఫలితాలు సాధించే దిశగా పని చేయాలని చెప్పారు. దీపాదాస్ మున్షి మాట్లాడుతూ, మెదక్ అంటే కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత ఉన్న జిల్లా అని అన్నారు. ఇక్కడ ఇందిరా గాంధీ గతంలో ఎంపీగా పని చేశారని గుర్తు చేశారు. “కార్యకర్తలకు మెదక్ అంటే ఎంతో ప్రేమ, అభిమానం ఉంది. మెదక్ జిల్లాలో కేసీఆర్, హరీష్ రావు లాంటి బీఆర్ఎస్ లీడర్స్ ఉన్నారు. అక్కడ మనం చాలా కష్టపడి పని చేయాలి. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వెళ్లాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయి. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మనం మంచి వ్యూహంతో పని చేయాలి. మంచి ఫలితాలు వచ్చేలా అందరూ క్షేత్రస్థాయిలో గట్టి పట్టుదలతో ముందుకు వెళ్లాలి” అని సూచించారు మున్షి.

# ఇద్దరు పిల్లల తల్లిపై మోజు పడి..

**హైదరాబాద్ -సూర్య వాస్తవం:** సూరారం పీఎస్ పరిధిలో నాలుగు రోజుల కనిపించకుండా పోయిన చిన్నారి కేసు విషాదాంతమైంది.హైదరాబాద్ సూరారం బాలిక హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుమానితుడిగా తిరుపతి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడంతో కీలక విషయాలు బయటకొచ్చాయి. మొత్తం కుటుంబాన్ని చంపేందుకు నిందితుడి కుట్ర చేసినట్లు పోలీసులు గుర్తించారు. బాలిక తల్లిపై మనసుపడ్డ నిందితుడు తిరుపతి.. ఇద్దరు పిల్లలు, ఆమె భర్తను చంపేందుకు ప్లాన్ చేసినట్లు ఒప్పుకున్నాడు. దానిలో భాగంగానే.. పిల్లల్ని చంపేసి ముళ్ల పొదల్లో పడేయాలని నిర్ణయించుకుని ఒక బాలికను దారుణంగా హత్య చేసిన నిందితుడు.. మరో చిన్నారి హత్యకు సిద్ధమైనట్లు పోలీసుల విచారణలో వెల్లడి కావడం కలకలం రేపుతోంది. ఇక.. పాపను హత్య చేసి మేడ్చల్ అటవీ ప్రాంతంలో వేసినట్లు చెప్పడంతో ఆయా ప్రాంతాల్లో గాలించారు పోలీసులు. దాంతో.. అటవీ ప్రాంతంలో మూట కట్టి పడేసిన ఓ సంచిని స్వాధీనం చేసుకున్నారు. పాప డెడ్‌బాడీగా గుర్తించి.. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు పోలీసులు.. కాగా.. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరగడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహం లభించినట్లు పోలీసులు తెలిపారు.అదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ కుటుంబంతో సూరారంలో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 12న కుమార్తె ఏం.జోష్న (7) కనిపించడం లేదని సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత పోలీసులు బాలిక కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలోనే.. అనుమానంతో తిరుపతిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది.ఈ ఘటనతో చిన్నారి కుటుంబంలో విషాదం నెలకొంది. 12 ఏళ్ల కుమార్తె హత్యపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గోనె సంచిలో బాలిక మృతదేహం కనిపించింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం జరిగింది. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరగడి గ్రామంలో గోనె సంచిలో బాలిక మృతదేహం లభించింది. చిన్నారులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, అపరిచితులకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభాకర్ హైదరాబాద్ వచ్చి కుటుంబంతో పాటు సూరారం కాలనీలో నివాసం ఉంటున్నాడు. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వారికి ఇద్దరు కుమార్తెలు కాగా, జోత్న్న పెద్ద కుమార్తె, వయసు ఏడు సంవత్సరాలు.ఈ విషయంపై పోలీసుల నుంచి సమాచారం అందుకున్న బాలిక తండ్రి ప్రభాకర్, తల్లి సుమ కన్నీరు మున్నీరవుతున్నారు. వారి పక్క ఊరైన తిరుపతి వీరి ఇంటికి వచ్చే క్రమంలో సుమతో పరిచయం ఏర్పడింది. ఆమెను కలిసేందుకు వస్తున్న క్రమంలో పాప అడ్డు వస్తుందనే హత్య చేసి ఉంటాడని పోలీసులు చెబుతున్నారు. పోలీసులు కేసు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# సజ్జలకు నోటీసులు.. నేడు విచారణకు రావాలని ఆదేశం

**గుంటూరు-సూర్య వాస్తవం:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంపై దాడి కేసులో వైసిపి కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డికి బుధవారం మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం విచారణకు హాజరు కావాలని ఈ నోటీసుల్లో పేర్కొన్నారు. వేర్వేరు కేసుల్లో ఉన్న సజ్జలకు దేశం విడిచి పారిపోకుండా లుక్ అవుట్ నోటీసులు పోలీసులు ఇప్పటికే జారీ చేశారు. మంగళగిరి టిడిపి కార్యాలయంపై దాడి కేసులో విచారణకు హాజరు కావాలంటూ తాజాగా ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు నేతలను పోలీసులు విచారించారు. దాదాపు 28 మందిని అరెస్ట్ చేశారు. మొత్తం 68 మందిని దాడికి పాల్పడినట్లు గుర్తించారు. వారిలో పలువురు నాయకులు హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించి అరెస్టు నుంచి మినహాయింపు పొందారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )